



# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

## హైదరాబాద్

12 పేజీలు, మంగళవారం | డిసెంబర్ 05, 2023 | www.navatelangana.com


### కేటీఆర్ మీటింగ్‌కు పలువురు ఎమ్మెల్యేలు డుమ్మా..!

- పార్టీ మారుతున్నారంటూ ప్రచారం
- ఖండించిన పలువురు ఎమ్మెల్యేలు
- కేసీఆర్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ

వార్త మెయిన్ పేజీలో...

### అవగాహనతో అన్నింటినీ జయించవచ్చు

- స్త్రీ శక్తి జాతీయ నాయకురాలు గద్దేం ఝాన్సీ
- ఎర్రమంజిల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశం

4 లో...

## క్యాబినెట్‌లోకి

# నగర నేతలకు అవకాశం..?

- బీఆర్ఎస్ తరహా ఫార్ములాతో భర్తీ చేసే ఛాన్స్
- పరిశీలనలో అంజన్‌కుమార్, మైనంపల్లి, ఫిరోజ్ ఖాన్ పేర్లు





తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు ముహుర్తం ఖరారైంది. ఇవ్వాలో.. రేపో.. ముఖ్యమంత్రి, ఒకరిద్దరు డిప్యూటీ సీఎం, మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉన్నది. త్వరలోనే క్యాబినెట్ కూర్పునకు అడుగులు పడనున్నాయి. అయితే హైదరాబాద్ జిల్లా నుంచి ఈ ఎన్నికల్లో ఒక్కరు కూడా గెలవకపోవడం కొంత ఇబ్బందికరంగా మారింది. ఫలితంగా కొత్తగా ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వంలో నగరానికి ప్రాతినిధ్యం కల్పించే అంశం డైలామాలో పడింది. దీంతో తొలి విడతలో నగర నేతలకు మంత్రివర్గంలో ఛాన్స్ దక్కకుండాపోయింది. ఆ స్థానంలో నగర శివారులో గెలిచిన అభ్యర్థులకు చోటు కల్పించే అంశాన్ని కాంగ్రెస్ అగ్రనేతలు పరిశీలిస్తున్నారు. అయితే ప్రభుత్వంలో హైదరాబాద్ రోల్ కీలకం కావడంతో రెండో విడత మంత్రివర్గ విస్తరణ నాటికి ఒకరిద్దరికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చేదానిపై కసరత్తు చేస్తున్నారు. ఇందులో అంజన్‌కుమార్ యాదవ్, మైనంపల్లి హన్మంతరావు, మైనార్టీ వర్గం నుంచి ఫిరోజ్ ఖాన్‌తో పాటు మరో ఇద్దరి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వీరిలో ఒకరిద్దరిని ఎమ్మెల్సీ చేసి మంత్రివర్గంలోకి తీసుకోనున్నారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

వివరాలు 11లో

### ఓయూలో ఉద్రిక్తత

- వీసీ ఛాంబర్‌లోకి తీసుకెళ్లిన విద్యార్థులు
- క్యాంపస్‌లో ప్రజాస్వామ్య వాతావరణాన్ని పునరుద్ధరించాలని డిమాండ్

వార్త మెయిన్ పేజీలో...

### ఓట్ల చీలికతోనే మల్లారెడ్డి గెలుపు..!

- ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు కాంగ్రెస్, బీజేపీకి..
- పోల్ మేనేజ్మెంట్‌లో దూసుకుపోయిన బీఆర్ఎస్ కింది స్థాయి క్యాడర్
- బీఆర్ఎస్‌కు నియోజకవర్గ వ్యాప్తంగా బలమైన క్యాడర్, సమిష్టి పని..
- ఎక్కువ సంఖ్యలో బీఆర్ఎస్ మున్సిపల్ మేయర్లు, చైర్మెన్‌లు, కౌన్సిలర్లు

7 లో...

### ఒంటె మాంసాన్ని విక్రయించాలని ప్లాన్

- ముగ్గురు నిందితుల అరెస్టు
- గతంలో మూడు ఒంటెలు వధించిన నిందితులు
- కిలో రూ.400లకు చొప్పున మాంసం విక్రయం

వార్త మెయిన్ పేజీలో...



### దుర్వాసనతో పొంగిపొర్లుతున్న మురుగునీరు

- మలక్‌పేటలోని వ్యవసాయ మార్కెట్ వద్ద దుస్థితి
- ఇబ్బందులు పడుతున్న రైతులు, వాహనదారులు
- సమస్యలను పరిష్కరించాలని అధికారులకు వేడుకోలు

12 లో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | డిసెంబర్ 05, 2023 | www.navatelangana.com



రెండోసారి ఎమ్మెల్యే గా గెలుపొందిన కాలేరు వెంకటేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన అంబర్ పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు కోట్ల రామకృష్ణ తదితర నాయకులు.

నవతెలంగాణ-అంబర్‌పేట

# కాంగ్రెస్ గెలుపుతో పలు చోట్ల సంబరాలు



**నవతెలంగాణ -సుల్తాన్ బజార్**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సాధించిన అద్భుత విజయాన్ని పురస్కరించుకొని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సెంట్రల్ యూనియన్ ఆఫీస్ నందు స్వీట్లు పంచి విజయోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బొందుగుల వెంకటేశ్వర రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్‌లను శాలువా, పూల దండలతో ఘనంగా సత్కరించారు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ శ్రీనివాసరావు ను కలిసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య ఉద్యోగులు ఎదు ర్కొంటున్న న్యాయమైన సమస్యలను పరిష్కరిం చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు. జీవో 317, 142 జీవోల విషయంలో ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేసేం దుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, యూనియన్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు గోవింద్ రెడ్డి మొగరాల శ్రీనివాస్, భా స్కర్, అనిల్, నర్సిరెడ్డి, నిరంజన్ తిరుపతి, జోసెఫ్ సంతోష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**గౌలిగూడలో సంబరాలు..**

గోషామాల్ నియోజకవర్గంలోని గౌలిగూడలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీని యర్ నాయకులు సంజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి తెలంగాణ ప్రజలు ఈ విజయం అందించి రుణం తీర్చుకున్నారని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు 6 గ్యారెంటీ సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. నియోజకవర్గంలో అన్ని డివిజన్ లలో పెద్ద ఎత్తున సంబరాలు జరిపా మన్నారు. పటాకులు కాల్చి పార్టీ కార్యకర్తలకు స్వీట్లు తినిపించి సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సిద్ధాంద్ యాదవ్, రాజు, శ్యామ్ నిర్మల్, రాకేష్, రూప్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

**101 కొబ్బరికాయలు కొట్టిన సంపత్ యాదవ్**

**అంబర్‌పేట:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో సోమవారం బాగ్ అంబర్ పేట డివిజన్ చెందిన అంబర్‌పేట నియో జకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ గుడి దగ్గర 101 కొబ్బరికాయలు కొట్టి



మొక్కు తీర్చుకున్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంపత్ యాదవ్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకులకు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ కన్వీనర్ నుతి శ్రీకాంత్ గౌడ్‌కు ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ ,మెగాసాయి, రాజకుమార్ సాయి, శివ, సల్మాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.





## ముఠా గోపాల్ గెలుపునకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు

- **బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంగి శెట్టి జగదీష్**

**నవతెలంగాణ-ముషీరాబాద్**

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ గెలుపునకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంగి శెట్టి జగదీష్ తెలిపారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ భారీ మెజార్టీతో గెలవడంతో ముషీరాబాద్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఠాగోపాల్ గెలుపునకు ప్రతీ ఒక్క కార్యకర్త, నాయకుడు అహర్నిశలు కృషి చేశారన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని 11 పద్మశాలి సంఘాలు గెలుపులో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పది సంవత్సరాలుగా అమలు చేసిన సంక్షేమ పథకాలు అత్యధిక మెజారిటీతో గెలుపొందడానికి కృషి చేశాయన్నారు. రాజకీయాలలో గెలుపోటములు సహజమని ప్రజా తీర్పును స్వాగతిస్తు న్నామన్నారు. నియోజకవర్గంలో ప్రతీ ఒక్క కార్యకర్త తామే కేసీఆర్, కేటీఆర్ అనే విధంగా ప్రజల వద్దకు వెళుతూ ఎమ్మెల్యే గెలుపునకు కషి చేశారని వారందరికీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో రాపోలు రమేష్, బింగి నవీన్,పున్న సత్యనారాయణ, ఆమంచి శ్రీనివాస్ ,తలకొక్కుల సంజీవ్ కుమార్,నారని కష్ణమూర్తి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా తీర్పును శిరసావహిస్తా..

- **ప్రజా ఏక్త పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్**

**నవతెలంగాణ -సుల్తాన్ బజార్**



ప్రజా తీర్పును శిరసా వహిస్తామని ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు, గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బోనాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం గౌలిగూడ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నట్టు తెలిపారు. గెలుపు, ఓటమితో సంబంధం లేకుండా ప్రజలకు సేవలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా తనకు ఓట్లు వేసిన ప్రజలకు కతజ్ఞతలు తెలిపారు. తమ పార్టీ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతుందన్నారు. తనకు ఎన్నికలో సహకరించిన వారందరికీ కతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గం నుంచి గెలిచిన ఎమ్మెల్యే రాజాసింగ్‌కు, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి శు భాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణలో ఓటింగ్ శాతం పెరిగింది

**బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్**



**నవతెలంగాణ-అంబర్‌పేట**

తెలంగాణలో బీజేపీ ఓటింగ్ శాతం పెరిగిందని ఆ పార్టీ ఓబీసీ మోర్చా నేషనల్ సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నిక ఫలితాలు ప్రజల ఆకాంక్షను జాతీయ స్థాయిలో ప్రతిబింభించాయని స్పష్టం చేశారు. మోడీ అసాధారణ పనితీరుకు రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ప్రజలు బీజేపీకి పట్టంకట్టారన్నారు. మధ్యప్రదేశ్ లో గతంలో కంటే బీజేపీకి ఎక్కువ మెజారిటీ ఇచ్చారని అన్నారు. అవినీతి విధానాలు, 10 జన్‌పథ్ కేంద్రీకృతంగా జరిగే రాజకీయాలను ప్రజలు తిరస్కరించడంతో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ అధికారం కోల్పోయిందన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీకి పెద్ద మెజారిటీ ఇవ్వలేదని... కామారెడ్డిలో ముఖ్యమంత్రి, కాబోయే వ్యక్తిని ఓడించి చరిత్ర సృష్టించామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకే 14 శాతం ఓటింగ్ శాతం పెరిగిందని చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే తమ ఓటు బ్యాంక్ 100 శాతం పెంచుకుని 8 స్థానాల్లో విజయం సాధించామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చేందుకు పట్టుదలతో లక్ష్యం కోసం ముందుకు సాగుతామని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్‌ను నిర్ణయిస్తాయనీ, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీ భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్నారు. 2024పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు రికార్డును బీజేపీ బ్రేక్ చేస్తుందని పెరిక సురేష్ వెల్లడించారు.



కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ అంబర్ పేట నియోజకవర్గం ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి తదితర నాయకులు.

నవతెలంగాణ-అంబర్‌పేట



గోషామహల్ నియోజకవర్గంలో మూడోసారి ఎమ్మెల్యే గా విజయం సాధించిన రాజాసింగ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైష్వాల్, ప్రధాన కార్యదర్శి రామకష్ణ (కట్టప్ప) తదితరులు.

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

## కాంగ్రెస్ జయకేతనం...ప్రజా విజయానికి సంకేతం

- మార్పునకే జై కొట్టిన తెలంగాణ ప్రజానీకం
- కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పిడపర్తి శ్రీగణేశ్

**నవతెలంగాణ-అంబర్‌పేట**



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని వర్గాలు కలిసి కాంగ్రెస్‌కు విజయా న్ని అందించి, మళ్లీ అధికారాన్ని అప్పగించడం ఇది ప్రజా విజయానికి సంకేతమని కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధా న కార్యదర్శి పిడపర్తి శ్రీగణేశ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ సర్కార్ వైఫ ల్యాలు, ప్రజా వ్యతిరేక చర్యల తో పాటు నిరుద్యోగం, సంక్షేమ పథకాలు నీరుగారడం వంటి అంశాలు ప్రజల్లో ఆగ్రహాన్ని కల్గిం చాయని, దీంతో వారు కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. సోమ వారం కాచిగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పదేండ్ల బీఆర్ఎస్ ఏలుబడిలో ప్రజలు ఎన్నో కష్టాలు అనుభవించారని.. వారి ఆకాంక్షలు నిర్వీర్యమ య్యాయని అన్నారు. దీంతో వారిలో వ్యతిరేకత, తీవ్ర అసంతృప్తి పెరిగిందన్నారు. టీపీసీసీ అధ్య క్షుడు ఎ.రేవంత్ రెడ్డి సారథ్యంలో పార్టీ పరంగా ఎన్నో ప్రజా ఉద్య మాలు, నిరసనన కార్యక్రమాలకు ప్రజలు కూడా మద్దతు తెలిపార న్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను రేవంత్ రెడ్డి సీఎంగా పదవీ స్వీకరించిన త ర్వాతే తప్పకుండా అమలు చేస్తారని గణేశ్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి అనేక ప్రచార సభల్లో పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసి... గెలి పించ డంలో అత్యంత కీలక పాత్ర పోషిం చిన రేవంత్ రెడ్డిని అభినందించా రు. కాంగ్రెస్ పట్ల విశ్వాసంతో ఓట్లు వేసిన ఓటర్లకు ఆయన ధన్యవాదా లు తెలియజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
మంగళవారం | డిసెంబర్ 05 2023 | www.navatelangana.com

# ఆశీర్వదించిన వారి హామీకై పనిచేస్తా

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన సంతోషంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెంకటేష్ ఫిలింనగర్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి ఖైరతాబాద్ కూడలి వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెంకటేష్ అధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ ప్రజలకుఇచ్చిన హామీలను నెరవేర్చు కుంటాను వారి ఆశీర్వాదాలతో గెలుపొందిన నేను వారికి రుణపడి ఉంటానని తెలిపారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం అలాగే ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశయాల మేరకు తాను పనిచేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ మార్గమధ్యమంలో విజయోత్సవానికి అహ్వానం పలుకుతూ ర్యాలీలో భాగస్వాములై పాల్గొన్నారు.

# ఓయూలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-ఓయూ



ఓయూలో సోమవారం విద్యార్థులు కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు కడారిసురేష్ మాట్లాడుతూ బానిస సంకెళ్లు నుండి విముక్తి పొంది స్వేచ్ఛ స్వాతృత్వం కలిగిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో ఉస్మానియా యూనివర్సిటీ లో విద్యార్థులు కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా విజయోత్సవర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో సబ్బండ వర్గాలు ఎస్సీ, ఎస్‌టీ,బీసీ , మైనారిటీ, ఓబీసీ వర్గాలు అభివృద్ధి చెందుతాయని సామాజిక న్యాయం జరుగుతుందని విద్యార్థులు పేర్కొన్నారు. ఓయూలో పింక్ పార్టీ కి వత్తాసు పలుకుతున్న అధికారుల నాటకాలు చెల్లవని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ నాయక్ , వినీత్ రాఘవ, సతీష్, వెంకటేష్ పవార్, వెంకటేష్, రాముడు, శరత్ ,శంకర్, శివ, నాగరాజు, విజయ్ శ్యామల, దీపిక, రాణి,విజయ, కృత్తిక, పాల్గొన్నారు.

# దక్షిణాదిలో మాదిగలను రాజకీయ శక్తిగా మారుస్తాం

## ప్రొ.గాలి.వినోద్ కుమార్

నవతెలంగాణ-ఓయూ



సాక్షాత్తు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాదిగల రిజర్వేషన్ వర్గీకరణ సమస్య పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని అందుకు కమిటీ వేస్తున్నామని చెప్పినప్పటికీ తెలంగాణలో ఒక్క రిజర్వుడు సీటు బీజేపీ గెలవక పోవడానికి ప్రధాన కారణమని ప్రొ.గాలి.వినోద్ కుమార్ అన్నారు. గత 30 సంవత్సరాలుగా మాదిగలను మందకృష్ణ మాదిగ మోసం చేస్తున్నాడని , అంతేకాకుండా మాదిగ కులాల్లో 90శాతం క్రైస్తవులేనని మతం మారిన దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు ఇవ్వమని సుప్రీంకోర్టుకు తెలిపిన బీజేపీకి మతం మారిన మాదిగ క్రైస్తవులకు రిజర్వేషన్ల వర్గీకరణ చేస్తామంటే ఎలా నమ్మి ఓటేస్తారని దక్షిణ భారత రాజకీయ జేఏసీ ఛైర్మన్ ప్రొ. గాలి వినోద్ కుమార్, టీఎస్ ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ తెలంగాణ ఇన్చార్జ్ మాతంగి ఓదెలు మాదిగ మాదిగ మేధావుల ఫోరం జనరల్ సెక్రెటరీ ప్రొ. నతనియల్ డాక్టర్ నరసింహా నాయుడు మాదిగ సంఘాల నాయకులు అన్నారు. సోమవారం తార్నాకలోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

# తీర్పును గౌరవిస్తా బీజేపీ అభ్యర్థి శ్రీగణేష్!

నవతెలంగాణ-కంటోన్మెంట్



ప్రజా తీర్పును శిరసావహి వహిస్తానని, ఎన్నికల్లో గెలుపోటములు సహజమే అని అని కంటోన్మెంట్ బీజేపీ అభ్యర్థి ఎం శ్రీ గణేష్ అన్నారు. సోమవారం ఆయన టిక్కెట్లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు అలాగే తనకు ఓట్లు వేసిన 42వేల మంది ప్రజలకు బిజెపి తరుపున కృతజ్ఞతలు తెలిపారు ఎన్ శ్రీ గణేష్ కంటోన్మెంట్ ప్రజల ఆకాంక్షల కొరకు బిజెపి పని చేస్తుందని తెలిపారు ఈ ఎన్నికలలో బీఆర్ఎస్ ప్రజలను ప్రలోభాలకు గురిచేసిందన్నారు. పథకాలను కట్ చేస్తామని భయపెట్టింది. తీవ్రంగా ఆరోపించారు. పోలింగ్ కు ముందు ఎలక్షన్ కోడ్ ను ఉల్లంఘించి తన పై తప్పుడు ఆరోపణలు చేశారు. నాపై ఏ ఆధారం లేకుండా తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. ఆరోపణలు చేసిన వారిపై న్యాయపోరాటం చేస్తారని వివరించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులోఉంటా..కంటోన్మెంట్అభివృద్ధికోసంనిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

# కంటోన్మెంట్ అభివృద్ధి లక్ష్యం : ఎమ్మెల్యే నందిత

నవతెలంగాణ-కంటోన్మెంట్



సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధితన ధ్యేయమని ఎమ్మెల్యే లాస్యనందిత స్పష్టం చేశారు. ప్రజలందరి సహాయ సహకారాలు తనకు ఉండాలన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజలకు చేరవేసేలా తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందిత అన్నారు. సోమవారం అమెకుశుభాకాంక్షలు ఎందుకునియోజ కవర్గానికి సంబంధించిన ప్రజానీకం. కారానాలోని ఎమ్మెల్యే లాస్యనందిత నివాసానికి పెద్ద తరలివచ్చారు.దివంగత ఎమ్మెల్యే సా యన్న లాగేతాను కూడా అందరికీ అందు బాటులో ఉంటానని వెల్లడించారు. ఈ మేరకు ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన లాస్యనందితకు తను ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి, అభినందించారు. జోహార్ సాయన్న నినాదాలు మిన్నంటాయి. జై లాస్య నందిత అంటూ అభిమానులు హోరెత్తించారు. ముఖ్యంగా ఎమ్మెల్యే లాస్యనందిత తను అమె చిన్ననాటి మిత్రులు కలిశారు. భారీ గజమాలతో సన్మానించారు. తమతో పాటు కలిసి చదువుకున్న తమ స్నేహితురా లు ఎమ్మెల్యే కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లాస్యనందిత తల్లి గీతమ్మ, పార్టీ నాయకురాలు నివేదిత, పలు వురు సీనియర్ నాయకులు, యువ నాయ కులు, ఉద్యమకారులు, ఆలయ కమిటీల సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్య లు, మహిళా నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ డిపోలో ఆర్టీసీ కార్మికుల సంబరాలు

నవతెలంగాణ-కంటోన్మెంట్



తెలంగాణలో తొమ్మిదిన్నర సంవత్సరాల ఒక నియంత పాలనకు చరమగీతం పాడిన ప్రజలకు ధన్యవాదాలని, తెలంగాణలో మంగళవారం కంటోన్మెంట్ ఆర్టీసీ డిపో కార్మికులు సంబరాలు నిర్వహించారు కార్మికులు హర్షధ్వానాలమధ్య ఆర్టీసీ కార్మికులు బాణాసంచాను కాల్చి సంతోషాన్ని వ్యక్తపరిచారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఏ విధంగా అయితే పనిచేసినమో అదే విధంగా బీఆర్ ఎస్ ప్రభుత్వాన్ని దించడంలో కూడా అంతే పని చేసామని ఆర్టీసీ జేఏసీ నాయకులు నాగేష్ పటేల్ అన్నారు. తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో కలిపే ప్రక్రియను పూర్తి చేయాలని కార్మిక నాయకులు శ్రీనివాస్ కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ ఛైర్మెన్ రామగిరి ప్రకాష్ మాట్లాడుతూ గత సంవత్సరం ఆర్‌టీసీ ఉద్యమంలో 50 మంది కార్మికుల సావుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కారణమైందని, రేవంత్ రెడ్డి నాయకత్వ ంలో కొత్తగా ఏర్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకుడు బొట్టు ప్రభాకర్, కార్మిక నాయకుడు కే.అంజయ్య, బుల్లెట్ శ్రీను, లక్ష్మయ్య, ఎం శ్రీనివాస్, అన్నపూర్ణ, దుర్గాబాయి, నారాయణమ్మ, విజయమ్మ, దుర్గాబాయి, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# తెలంగాణలో భారీ వర్షాలు

## హెచ్చరించిన వాతావరణ శాఖ

హైదరాబాద్,డిసెంబర్4 : రాష్ట్రంలో రాగల రెండు రోజుల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులతోపాటు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. భూపాలపల్లి, జయశంకర్, ములుగు, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంటూ ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది.కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. వరంగల్, హన్మకొండ, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేటతో పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది.

# శ్రీనివాస్ యాదవ్‌కు సన్మానం

నవతెలంగాణ-బేగంపేట



సనత్ నగర్ నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ సాధించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు నియోజకవర్గంలో నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్‌రెడ్డి సనత్ నగర్ నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను తన నివాసంలో కలిసి శాలువాలతో సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే తలసాని తను ఎప్పటి లాగే నిరంతరం ప్రజల్లో వుంటానని నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన సనత్ నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

4

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

మంగళవారం | డిసెంబర్ 05 2023 | www.navatelangana.com

## కేటీఆర్‌ను కలిసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే నందిత



నవతెలంగాణ-తెలంగాణ

కంటోన్మెంట్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్య నందిత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లాస్య నందితకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత పాల్గొన్నారు.

## క్రీడాకారులకు చైర్మన్,శ్యాట్ చైర్మెన్‌లు ఇవ్వాలి : సతీష్ గౌడ్



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత 2014 నుంచి 2023 వరకు గడచిన కాలంలో తెలంగాణ క్రీడా సమాజం అస్తవ్యస్తంగా తెలంగాణ క్రీడా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మట్టపల్లి సతీష్‌గౌడ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. దీనికి ప్రధాన కారణం ఎటువంటి క్రీడా నైపుణ్యం క్రీడలలో అవగాహన లేని వ్యక్తులకు క్రీడా శాఖ మంత్రిగా మరియు శ్యాట్స్ చైర్మన్ పదవులు కట్టబెట్టడం వల్ల వారు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేకపోయారు విఫలమయ్యారన్నారు. గౌడ్ క్రీడా సమాజం నుండి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇకనైనా క్రీడా నైపుణ్యం ఉన్న అభ్యర్థులకు ఈ పదవులు కట్టబెట్టి క్రీడా లోకాన్ని కాపాడగలరని కోరారు.

## సీపీఐ ఎప్పుడు ప్రజల పక్షమే

### సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజల తీర్పును స్వాగతిస్తున్నామని, కనీసం ఈ ఐదేండ్లలోనైనా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మౌలిక వసతులైన మంచినీటి, డ్రయినేజీ, రోడ్లు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కంపెల్లి శ్రీనివాస్ ఒక ప్రకటన కోరారు. అడ్డగుట్ట,మాణిక్యేశ్వర్ నగర్ ప్రజల చిరకాల వాంఛ అయిన ఆసుపత్రి హామీని నెరవేర్చాలని, రోడ్లు వెడల్పుని చేపట్టాలని, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిన అందుబాటులోకి తేవాలన్నారు.సంక్షేమ పథకాల ఎంపికలో పారదర్శకత పాటించాలి.పై హామీలను నెరవేర్చ డానికి కృషి చేస్తూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియజేస్తూ. లేనియెడల సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు తప్పవన్నారు.

## 2024 జనవరి 4న గుజరాతి ఏక్తా మహెూత్సవం



నవతెలంగాణ-బంజారాహిల్స్

నగరంలో తెలంగాణ గుజరాతీల కోసం క్రీడలు, సంస్కృతి, ప్రతిభ అండ్ అందాల పోటీ అతిపెద్ద ఈవెంట్ తెలంగాణ గుజరాతీ సమాజ్ ద్వారా నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. సోమవారం సోమాజిగూడలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఈ విధంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లా డుతూ ఈ కార్యక్రమం 2024 జనవరి 7, నుండి 21 ఏప్రిల్, జరగగా జనవరి 4,తెలంగాణ గుజరాతీల భారీ రోడ్ షోతో ప్రారంభించబడుతుందని,4 నెలల పాటు ప్రదర్శించబడుతుందన్నారు. 4 నెలల ఈవెంట్‌లో క్రీడలు, క్రికెట్, మహిళల కోసం బాక్స్ క్రికెట్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, కిడ్స్ ఫ్యాషన్ షో, మిస్ , మిసెస్ తెలంగాణ గుజరాతీ, డ్యాన్స్ గుజరాతీ డ్యాన్స్, ధారియా, కడాకియా వాయిస్ అఫ్ గుజరాతీ, నాచ్ బలియే, చాలా మరిన్ని ఉంటాయన్నారు. గుజరాతి ఏక్తా మహెూత్సవం జీఈఎం-24 యొక్క గ్రాండ్ ఫినాలే ఏప్రిల్ 2024 లో ప్రదర్శించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులుగా ప్రేమల్ పరేఖ్ ప్రెసిడెంట్-తెలంగాణ గుజరాతీ సమాజ్, చందూలాల్ పటేల్-వైస్ ప్రెసిడెంట్, మన్సుఖ్ పటేల్, వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ గుజరాతీ సమాజ్, మినల్ వఖారియా-జనరల్ సెక్రటరీ, కృష్ణకాంత్ పారిఖ్-కోశాధికారి, చేతన్ భోగాని-ట్రస్టీ జస్మత్ పటేల్-చైర్మన్ ఉన్నారని పేర్కొన్నారు.

## గెలుపు ఓటములు సహజమే

### కార్పొరేటర్ విజయరెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో గెలుపు ఓటుములు సహజమేనని ఖైరతాబాద్ నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి రెండో స్థానంలో నిలవడంతోపాటు హామీ తూమి అన్నట్టుగా పోటీలో నిలిచిన అమె గెలుపుకు ఎవరు శాశ్వతం కారిని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ తనకు సహకరించడంతోపాటు ఇద్దరు సీనియర్ నాయకులను మధ్య పోటీలో ఉన్న తనకు అద్భుతమైన సహకారం అందించి ద్వి తీయ స్థానాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. వారి అభివృద్ధి కొరకు నిరంతరం పోరాడుతూనే ఉంటానని వారికి రావలసిన సంక్షేమ పథకాలను అందించే బాధ్యత తీసుకొని ప్రస్తుతం ఎమ్మెల్యేగా గెలుపొందిన అభ్యర్థి ఇచ్చిన హామీలను విస్మరిస్తే పోరాటం చేసి మరి వారి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

**ఓటమికి పార్టీ నాయకులే కారణం**

పార్టీ నాయకులు పార్టీ కొరకే కొందరు మాత్రమే పార్టీ నిబంధనలను తుంగలోకి తొక్కి వ్యక్తిగత కక్ష సాధింపులకు పాల్పడ తారని తన ఓటమికి కారణమైన వారు ఎవరైనా సరే అందరితో కలిసి ముందుకు వెళ్లడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో విఆర్ఎస్ తరపున ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ గా గెలుపొందిన తాను 2014 ఎన్నికల్లో వైయస్సార్ టిపి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశాను. కుటిల రాజకీయాలతో తన ఓటమికి పాల్పడ్డవారు ఇంతకన్నా భారీ మూల్యాన్ని చెల్లించుకుంటారు. పార్టీ మారిన వారందరూ మళ్లీ కాంగ్రెస్ పార్టీకి తిరిగి వస్తారని ఆశాభావాన్ని వ్యక్తపరుస్తూ ఎన్నికల వేళ చిన్నచిన్న తప్పిదాలు పొరపాట్లు జరుగుతూనే ఉంటాయని వాటి గురించి పట్టించుకోవడం సమంజసమైన విషయం కాదని వివరించారు. జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో వాడుకొని ఓటమికి కారణం కాగా గత కొన్ని నీళ్లుగా ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీచేయాలని ప్రయత్నిస్తున్న డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి అనుచరులు అలాగే మాజీ కార్పొరేటర్లు పార్టీలో సీనియర్ నాయకులు ముందుగా విజయ రెడ్డికి మద్దతు పలకపోయినా చివరి క్షణంలో అమె ప్రచారం పోరాట స్వభావాన్ని చూసి మద్దతు తెలిపిన అప్ప టికే పోటీలో ఉన్న సీనియర్ నాయకులు మీరు పార్టీల వారు భారీ ప్రచారంతోపాటు నగదు పంపిణీ అలాగే గెలుపొందిన తర్వాత ప్రభుత్వ పథకాలలో ఎటువంటి లబ్ధి చేకూర్చే అవకాశం ఉండగానే భయాందోళన సృష్టించడం వలన ప్రధానంగా తాను ఓటమికి గురయ్యానని తెలిపారు. తన తమ్ముడిని ఎన్నికల ప్రచారంలో వాడుకున్న నష్టమేమీ లేదని నిజాన్ని అభిమానించే ప్రతి ఒక్కరూ పిజార్ కుటుంబ సభ్యులతో అయన నమ్ముకున్న సిద్ధాంతంతో కట్టుబడి ఉంటారని ప్రజలకు సేవ చేయడమే మార్గంగా ముందుకు వెళతానని ఇందులో ఎటువంటి అనుమానం అక్కరలేదని చెప్పారు.

## అవగాహనతో అన్నింటినీ జయించవచ్చు

### - స్త్రీ శక్తి జాతీయ నాయకురాలు గడ్డం ఝాన్సీ



నవతెలంగాణ-బంజారాహిల్స్

బాలికలపై జరుగుతున్న హింసలు దాడులు ముఖ్యంగా దళిత బాలికల పట్ల జరుగుతున్న అనేక రకాల దాడులను సమర్ధవంతంగా అరికట్టాలంటే అవగాహనతో పాటు విద్య ఎంతో అవసరమని స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గడ్డం ఝాన్సీ తెలిపారు.సోమవారం ఎర్ర మంజిల్ లోని ప్రభుత్వ పాఠశాలతో పాటు అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న విద్యార్థులకూ పనిచేస్తున్న ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న అమె మాట్లాడుతూ వివరించారు.దళిత అదివాసి మాలికలపై హింసకు వ్యతిరేకంగా నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు ప్రచార ఉద్యమాలను నిర్వహిస్తున్నట్లు ప్రకటిం చారు. ప్రభుత్వ పాఠశాలలో క్లినిక్లు అంగన్వాడి కేంద్రాలు ఇతర ప్రభుత్వ పరిధిలోని హాస్టల్లో పర్యటించి ఈ ప్రచార ఉద్యమాల ద్వారా అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు అండగా ఉండే ప్రయత్నం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత స్త్రీ శక్తి స్టేట్ కోఆర్డినేటర్ మంజుల, సుమతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా డీజీపీగా బాధ్యతలు చేపట్టిన రవిగుప్తాను రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం లక్డీకాపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో కలిసిన దృశ్యం.

నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | డిసెంబర్ 05, 2023 | www.navatelangana.com

# 'మర్రి రాజశేఖర్ రెడ్డి' కి కార్పొరేటర్ శుభాకాంక్షలు



**నవతెలంగాణ-నేరేడ్‌మెట్**

భారీ మెజారిటీతో గెలిచిన మల్కాజిగిరి నియోజకవర్గం నూతన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని సోమవారం అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శాంతి శ్రీనివాస్ రెడ్డి కలిసి, పూలబొకే, శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ గెలుపుకు దోహద పడిందన్నారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఆనందంగా ఉందన్నారు. మల్కాజిగిరిలో వరుసగా బీఆర్ఎస్ మూడో సారి విజయం సాధించిందని ఈ ఘనత మర్రి రాజ శేఖర్ రెడ్డికే చెందుతుందన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు



- అన్ని స్థాయిల సిబ్బందికి అభినందనలు
- సీపీ డీఎస్ చౌహాన్ ఐపీఎస్

**నవతెలంగాణ-మల్కాజిగిరి**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలు కాపాడిన సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ డి ఎస్ చౌహాన్ ఐపీఎస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న అన్ని స్థాయిల పోలీసు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన రోజు నుండి కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకూ క్రమశిక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించడం వల్లే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని కమిషనర్ పేర్కొన్నారు. అవసరమైన చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేయడం ద్వారా అన్ని రకాల అక్రమ తరలింపులు అడ్డుకోవడం సాధ్యం అయిందని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.భద్రారెడ్డి, సభ్యులు కృష్ణా రెడ్డి తదితరులు కమిషనర్‌ని కలిసి రాచకొండ పోలీసు సిబ్బంది తరపున కమిషనర్‌కి కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలిపారు.

# కృషి హై స్కూల్ 'స్పోర్ట్స్ ఫెస్ట్ 9' కార్యక్రమం



- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఈ.వెంకట్ రెడ్డి

**నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట**

సూరారం కాలనీ కృషి హై స్కూల్ స్పోర్ట్స్ ఫెస్ట్ 9 ప్రారంభోస్తావ కార్యక్రమం రామ్ లీల మైదానంలో సోమవారం చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీడిమెట్ల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈ.వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు ఆటల పోటీలలో కూడా రాణించాలన్నారు. అని పోటీలలో గెలుపు ఓటములు సహజం ఓడిపోయినా వాళ్లు ఏ మాత్రం బాధపడకుండా మరింత పట్టుదలతో ముందుకు వెళ్లాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ పోరంకి శ్యామ్ ప్రసాద్, ఉపాధ్యాయ బృందం, స్కూల్ పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ విజయం సాధించిన కేపీ. వివేకానంద్



**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కేపీ. వివేకనంద్ వరసగా హైట్రిక్ విజయం సాధించడం తెలంగాణ రాష్ట్ర చరిత్ర పుటల్లో ప్రత్యేక పేజీ లిఖించారని బీఆర్ఎస్ శ్రేణుల్లో మరింత జోష్ నింపాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ తంగ లక్ష్మారెడ్డి, జై గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి, భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బీసు వెంకటేష్ గౌడ్‌లు అన్నారు. ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా సోమవారం ఆయన నివాసానికి భగత్ సింగ్ నగర్ నాయకులు, కార్యకర్తలతో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. తిరుగులేని నాయకుడిగా, ప్రజాసేవకుడిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవితకాలం రాజకీయంగా, సామాజికంగా సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జెల్లా వెంకటేష్, స్థానిక నాయకులు చిప్ప రమేష్, ప్రతాపరెడ్డి, యువజన విభాగం నాయకులు హరికుమార్, ప్రేమ్ కుమార్, సదల రమేష్, హరిహరరావు, ఈ.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'అభిమాన నాయకుడి'కి అభినందనలు



**నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్**

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో చరిత్రను తిరగరాస్తూ 85576 ఓట్ల మెజారిటీతో నూతన రికార్డులను సృష్టించి రాజకీయ చదరంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించుకున్న కుత్బుల్లాపూ ర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ వీరుడు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌కి శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసం వద్దకు భారీ సంఖ్యలో చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ చైర్మెన్ సన్నా శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీలు చినంగి వెంకటేశం ముదిరాజ్, సన్న కవితా శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బూర్గుబావి హనుమంతరావు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన కార్పొరేటర్లు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గజమాలలో, శాలువాలతో ఎమ్మెల్యే సత్కరించారు.

**కుత్బుల్లాపూర్:** ప్రజల మద్దతుతో అఖండ విజయాన్ని అందుకుని హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నిలిచిన కేపీ.వివేకానంద్‌కి రాష్ట్రంలోని పలు దేవాలయాలకు చెందిన ప్రధాన అర్చకులు సోమవారం ఉదయం కుత్బుల్లాపూర్ లోని నివాసంలో జరిగిన కార్యక్రమంలో వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ 16వ వార్డ్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ నాగరాజ్ యాదవ్ వారి మిత్రబృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**కుత్బుల్లాపూర్:** ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ని, కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి తన నివాసం వద్ద కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కుత్బుల్లాపూర్ వివేకానంద్ భారీ మెజారిటీతో గెలవటం వారి పనితనానికి ప్రజల మద్దతు నిరూపించారాని విశ్వకర్మ కాలనీ వెల్ఫర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే వివేక్ ఉదయం 7గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసారని ఆ పనుల ఫలితమే మూడో సారి హ్యాట్రిక్ విజయం అన్నారు. ఇప్పటికి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల సాధకాలు, బాధకాలు, కష్టాలు, నష్టాలు, బాధల్లో ఎమ్మెల్యే వివేకానంద తోడు ఉన్నారని అన్నారు. ఎమ్మెల్యేకు గెలుపు కోసం ఆర్నిశలు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి, ప్రజా బంధువులకు, ప్రజా ప్రతినిధులకు విశ్వకర్మ కాలనీ వెల్ఫర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.



**దుండిగల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా మూడోసారి రాష్ట్రంలోనే భారీ మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ని సోమవారం కలిసి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ,సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి పూల బొకే అందించి, అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రెసిడెంట్ గోపాలకృష్ణ ముదిరాజ్, మహిళా నాయకులు సబిత జలంధర్ రెడ్డి, రజిత రెడ్డి, యువ నాయకులు తదితరులు ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియజేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | డిసెంబర్ 05, 2023 | www.navatelangana.com



## హ్యాట్రిక్ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన తూము శ్రావణ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధించిన మాధవరం కృష్ణారావును, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తనతో పాటుగా మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, అన్ని కాలనీల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## 'పిల్లలకు నచ్చిన రంగంలోనే ప్రోత్సాహించాలి'



- క్రీక్ ప్లానెట్ స్కూలు నెప్ట్యూన్ క్యాంపస్ వార్షికోత్సవాలు
- నత్య ప్రదర్శనలు, నాటకాలతో ఆకట్టుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

క్రీక్ ప్లానెట్ స్కూలు నెప్ట్యూన్ క్యాంపస్ వార్షికోత్సవాలు కూకట్‌పల్లిలోని కైతలాపూర్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైంటిస్ట్ డాక్టర్ నేహా హెబాల్కర్, వైస్ చైర్మెన్ పాండురంగాచారి హాజరయ్యారు. పిల్లలకు సమాజంపై అవగాహన కల్పిస్తూ, వారికి నచ్చిన రంగంలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని చెంపాఘోషల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల నత్య ప్రదర్శనలను తిలకించి అభినందించారు. పిల్లల నత్య ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కాస్మిక్-లామ్-బి- గస్ ద వే అహెడ్ ఇతివంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నత్య ప్రదర్శనలు, నాటకాల ద్వారా విజ్ఞాన శాస్త్రం గొప్పతనాన్ని తెలిపారు. విద్యార్థుల ప్రదర్శనకు అథితులు, విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి చౌరస్తాలో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వము ఏర్పాటు చేసిన సందర్భంగా టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, గౌస్ బాయ్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, ఉమేష్ సింగ్, ప్రవీణ్, శ్యామ్ రావు, పంజా శ్రీనివాస్ యాదవ్, సయ్యద్ మబ్బు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి, శ్రద్ధలతో 'కార్తీక మాస' పూజలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్ పట్టణ పరిధిలోని కానాజిగూడలో ప్రసిద్ధి గాంచిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో కార్తీక మాస ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు కార్య నిర్వహకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో కార్తీక మాసం మూడో సోమవారం శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య అర్చిత మహా స్పటిక లింగానికి సహస్ర లింగార్చన, రుద్రాభిషేకం, పూర్ణాహుతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేపీ.వివేకానంద్ హ్యాట్రిక్ విజయం రికార్డ్



- యూత్ నాయకులు కొలుకుల జైహింద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కె.పి. వివేకానంద్ వరసగా హ్యాట్రిక్ విజయం సాధించడం రికార్డ్ అని రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ (85 వేల) పైచిలుకు ఓట్లు సాధించి చరిత్ర సృష్టించారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన విభాగం సీనియర్ నాయకులు కొలుకుల జైహింద్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన నివాసానికి జగద్గిరిగుట్ట డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పుష్పగుచ్చం అందజేసి , శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. తిరుగులేని నాయకుడిగా ప్రజాసేవకుడిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవితకాలం రాజకీయంగా, సామాజికంగా విస్తృతంగా సేవలు అందించాలన్నారు. తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని బీఆర్ఎస్ పార్టీ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూడల పాపయ్య గౌడ్, జి.గణేష్, గుజ్జుల పాపిరెడ్డి, రాయి విగ్నేష్, ఎత్తారి మారయ్య, చుండూరు దాసు, గుంజా మహంకాళి, జ్యోతి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ ప్రజల ఆమోదంతో ముచ్చటగా మూడవసారి హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కి ఎమ్మెల్సీ శంభీపూర్ పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రావుల శేషగిరి, మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా తీర్పును శిరసావహిస్తా...



- రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తా
- కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్/కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో 65 వేలకు పైగా ఓట్లు వేసి తనకు మద్దతు తెలిపిన కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. బాలానగర్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన పార్టీ ముఖ్య నాయకులు, డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని తాను ఓటమిపాలైనప్పటికీ రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటానని, పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ అర్హులైన వారికి పథకాలు అందేలా ప్రతి కార్యకర్త ప్రజలకి గుర్తుచేయాలని కోరారు. ఓటమికి అధైర్య పడకుండా రాబోయే పార్లమెంట్ గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా ఏమిటో చూపించేలా పనిచేయాలని కోరారు. అనంతరం ఎన్నికల్లో ఓటమి గల కారణాలపై పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిప్రాయాలు సేకరించామని, ఆ తప్పులను పునరావృతం కాకుండా సరిదిద్దుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి బాలాజీ, సత్యం శ్రీరంగం, పుష్ప రెడ్డి, నాగిరెడ్డి, తూము వేణు, యాదగిరి గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
మంగళవారం | డిసెంబర్ 05, 2023 | www.navatelangana.com



# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి




**నవతెలంగాణ-మహేశ్వరం**

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మహేశ్వరం పోలీసుస్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. రాచులూరు గేట్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి సుమారుగా 45 నుంచి 50 ఏండ్లు ఉంటాడు. అతని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోస్టు మార్టం నిమిత్తం మృత దేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అతని ఆచూకి తెలిసిన వారు మహేశ్వరం పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ రవీందర్ తెలిపారు.

## గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**నవతెలంగాణ-తలకొండపల్లి**

మండల పరిధిలోని కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు ఎన్నికల్లో తన గెలుపు కోసం రెండు నెలలుగా ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులకూ, కార్యకర్తలకూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రజా తీర్పును శిరసా వహిస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. గెలుపోటములు సహజమని, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులెవ్వరూ అధైర్యపడొవద్దనీ, తాను ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, ప్రజా సమ్యలు ఎప్పటికప్పుడూ పరిష్కరిస్తానని తెలిపారు.

## బీఆర్ఎస్ అహంకారమే కాంగ్రెస్ విజయానికి పునాది

- కార్యకర్తల కృషి, ప్రజల తీర్పు మరువలేనిది
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూడ వీరేశం



**నవతెలంగాణ-కేశంపేట**

ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసిందికాక, బీఆర్ఎస్ వ్యవహరించిన దురా హంకార శైలే నేడు కాంగ్రెస్ పార్టీ విజయానికి పునాదిగా మారిందని కాంగ్రెస్ కేశంపేట అధ్యక్షులు గూడ వీరేశం అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం ప్రకటించిన ఎన్నికల ఫలితాలలో షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కోసం కార్యకర్తల కృషి, ప్రజల తీర్పు ఎన్నటికీ మరువలేనివని వారందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో సామాజిక వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిపోయిందని ఆరోపించారు. బీసీ వర్గానికి చెందిన వీర్లపల్లి శంకర్‌కు టికెట్ ఇవ్వడం పట్ల టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రాబోవు ఐదేండ్లలో మండలంలో ఎప్పు డు లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామని హామీనిచ్చారు. వీర్లపల్లి శంకర్ గెలుపు కోసం కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే కాలె యాదయ్యకు శుభాకాంక్షలు వెల్లువ



**నవతెలంగాణ-షాబాద్**

చేవెళ్ల సిట్టింగ్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య మూడవసారి గెలవడంతో సోమవారం ఎమ్మెల్యే యాదయ్య తన సొంత గ్రామం చించల్‌పేటకు వెళ్లి, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన నాయకులకు, కార్యకర్తలకు రుణపడి ఉంటానని యాదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బండ సతీష్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్.మహేందర్‌రెడ్డి, రమేష్, అజయ్‌కుమార్, కృష్ణ, కుమార్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం హర్షనీయం

**నవతెలంగాణ-మంచాల**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం హర్షనీయమని ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఆర్టీసీ ఇబ్రహీంపట్నం డిపో టీజేయూఎం అధ్యక్షులు భర్తల శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పదేండ్ల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొని రాత్రింబవళ్లు దుర్భర జీవితం గడిపారని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండటం ఖాయమన్నారు.

# ఓట్ల చీలికతోనే మల్లారెడ్డి గెలుపు..!

- పోల్ మేనేజ్‌మెంట్‌లో దూసుకుపోయిన బీఆర్ఎస్ కింది స్థాయి క్యాడర్
- నియోజకవర్గ వ్యాప్తంగా సమిష్టిగా గెలుపునకు కృషి
- ఎక్కువ సంఖ్యలో బీఆర్ఎస్ మున్సిపల్ మేయర్లు, చైర్మెన్లు, కౌన్సిలర్లు ఉండటం సానుకూలం
- గణనీయంగా పెరిగిన బీజేపీ ఓటింగ్



**నవతెలంగాణ-మేడ్చల్**

మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి గెలుపునకు ప్రధాన కారణం ఓట్ల చీలికనేగా తెలుస్తోంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 80 వేలకు పైచిలుకు ఓట్ల మెజార్టీ సాధించిన మల్లారెడ్డి ఈసారి ఎన్నికల్లో 1,86017 ఓట్లు సాధించి సమీప ప్రత్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌ను ఓడించి 33,419 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. కాగా నామినేషన్ల చివరి తేదీన బీజేపీ అభ్యర్థిగా ఏనుగు సుదర్శన్‌రెడ్డి పేరును బీజేపీ అధిష్టానం ప్రకటించినప్పటికీ అనూహ్యం గా 50వేల 535 ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. బీజేపీ అభ్యర్థి నియోజకవర్గ వ్యాప్తంగా హంగు ఆర్భాటాలు లేకుండా ప్రచారం చేసినా గణనీయమైన స్థాయిలో ఓట్లు రాబట్టడం గమనార్హం. బీజేపీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి 10వేలలోపు ఓట్లకు పరిమితమైతే కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ సునాయాసంగా విజయం సాధించేవారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్, బీజేపీలకు చీలడంతో బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి విజయానికి దోహదం అయ్యింది. నియోజకవర్గ వ్యాప్తంగా మల్లారెడ్డి పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ ఎన్నికలకు రెండు నెలల ముందే సొంత డబ్బుతో మున్సిపాలిటీలు, గ్రామాల్లో రోడ్లు నిర్మాణం, ఆలయాలు, కుల సంఘాలకు డబ్బు పంపిణీ చేయడంతో ఓటర్లలో మార్పు వచ్చిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 6,37,839 మంది ఓటర్లు ఉన్నప్పటికీ 3,96,988 ఓట్లు పోలయ్యా య. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడి అభ్యర్థుల ఖరారు మొదలైనప్పటి నుండే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రధానంగా హోరాహోరి ప్రచారం కొనసాగింది. రంగంలోకి ఆలస్యంగా ఎంట్రీ ఇచ్చిన బీజేపీ సైలెంట్‌గా గణనీయమైన స్థాయిలో 50 వేల పైచిలకు ఓట్లు రాబట్టి కాంగ్రెస్ విజయానికి గండి కొట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ట్రయాంగిల్ పోటీ నెలకొన్న స్థానాలలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీఆర్ఎస్, కాంగ్రెస్ ల రెండు పార్టీల వైపు చీలి బీఆర్ఎస్ విజయానికి దోహదం చేశాయి. మేడ్చల్ బీఆర్ఎస్ గెలుపునకు మరో ప్రధాన కారణం నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ క్యాడర్ బలంగా ఉండడంతో పాటు రాష్ట్రంలో కెల్లా అత్యధిక మున్సిపల్ కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలు ఈ నియోజకవర్గంలో ఉండి మేయర్లు, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మెన్‌లు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ ప్రజాప్రతి నిధులు ఉండి సమిష్టిగా కృషి చేయడంతో మల్లారెడ్డి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు.



# నేడు చాట్ల శ్రీరాములు 92వ జయంతి



**నవతెలంగాణ-కల్చరల్**

నటుడుగా దర్శకుడిగా రచయితగా ప్రయోక్తగా రంగస్థలంపై వివిధ భూమికలు పోషించిన చాట్ల శ్రీరాములు 92వ జయంతిని నేడు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ నాటక సంస్థ రస రంజని సంస్థ అధ్యక్షులు డాక్టర్ కే.వీ.రమణ తెలిపారు. సోమవారం మాసబ్ ట్యాంక్‌లోని ఆయన నివాస కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత 25 ఏండ్లుగా చాట్ల శ్రీరాములు జయంతి నిర్వహిస్తూ రంగ స్థల ప్రముఖులను నగదు పురస్కారంతో సత్కరిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాదికి తెలుగు విశ్వవిద్యాలయం లోని ఎన్.టీ.ఆర్. కళా మందిరంలో జరిగే కార్యక్రమంలో రంగస్థల పరిశోధకుడు రచయిత నటుడు డాక్టర్ కందిమళ్ల సాంబశివ రావుకు చాట్ల శ్రీరాములు స్మారక ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేశామని తెలిపారు. ముఖ్య అతిథిగా తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగేడు కిషన్‌రావుతో పాటు పలువురు రంగస్థల ప్రముఖులు సభలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంస్థ కార్యదర్శి ముట్నూరి కామేశ్వర రావు, దుగ్గిరాల సోమేశ్వరరావు, మోహన్ సేనాపతి, నటరాజ్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగంలో చేరిన లచ్చిరెడ్డి

**నవతెలంగాణ -సుల్తాన్ బజార్**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో డిప్యూటీ కలెక్టర్, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ వ్యవ స్థాపక అధ్యక్షుడు వి. లచ్చిరెడ్డి మళ్లీ ఉద్యోగంలో చేరారు. సోమవారం సీసీఎల్ఏ నవీన్ మిట్టల్‌ను కలిసి రిపోర్ట్ చేశారు. రాష్ట్రంలో ఆర్టీసీ సమ్మె కాలంలో రెవెన్యూ ఉద్యోగ సంఘాల తరఫున మద్దతు తెలపడంతో కీసర ఆర్డీవో లచ్చిరెడ్డిపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ సమ్మెకు మద్దతు ఇచ్చారన్న అక్కసుతో బదిలీ వేటు వేశారు. అంతటితో ఆగకుండా కక్షపూరితంగా వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. సుమారు నాలుగు ఏండ్లుగా విధులకు దూరంగా ఉన్నారు. ఈ మధ్య కాలంలోనే ఆయన ధరణి పోర్టల్ వైఫల్యాల గురించి బహిరంగంగానే విమర్శలు చేశారు. సభలు, సమావేశాల్లో సాంకేతిక లోపాల గురించి ఆధారాలతో సహా వివరించారు. వీఆర్వో వ్యవస్థ రద్దు చేయడాన్ని కూడా తప్పుపట్టారు. దాంతో పాటు లాటరీ సిస్టం ద్వారా ఇతర శాఖలకు పంపడాన్ని నిరసించారు. తాజాగా ప్రభుత్వం మారుతుండడంతో విధుల్లో చేరడం చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా వీఆర్ఏ జేఏసీ నాయకులు సతీష్ కుమార్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# సంక్షేమానికే సబ్బండ వర్గాలు సమ్మతిచ్చాయి



**నవతెలంగాణ-జవహర్‌నగర్**

సంక్షేమానికే సబ్బండ వర్గాలు సమ్మతిచ్చాయని, మేడ్చల్ ప్రజల రుణం తీర్చుకోలేనిదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం జవహర్ నగర్ కార్పొరేషన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారులు, 28వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మల్లారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్‌ను మరింత అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతానన్నారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ అధ్యక్షుడు బూడిద వెంకటేష్, దయాకర్ చారి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం క్రీడాకారులకు నిలయంగా మారాలి



- విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ కళాశాల చైర్మెన్ డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు

**నవతెలంగాణ-ఘట్కేసర్**

తెలంగాణ రాష్ట్రం క్రీడాకారుల రాష్ట్రంగా ఎదగాలని విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గౌతమ్ రావు అన్నారు. వాలీబాల్ క్రీడలో మొదటి స్థానం సాధించిన క్రీడాకారుల సన్మాన సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, తమ కళాశాలకు పేరు తేవాలని అన్నారు. అనంతరం క్రీడాకారులకు సన్మాన పత్రం, క్రీడా దుస్తులు అందజేశారు. వీబీఐటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గత నెల శ్రీనిధి కళాశాలలో నేషనల్ లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్‌లో 38 కళాశాలలకు చెందిన జట్లు పాల్గొనగా శ్రీనిధి జట్టుపై వీబీఐటీ జట్టు గెలిచి ప్రథమ స్థానంలో నిలించిదని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో శివరాజ్, కళ్యాణ్, నాగసాయి, పరమేశ్, సందీప్‌లో క్రీడల్లో తమ ప్రతిభ కనబరిచి ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పీ.వీ.ఎస్. శ్రీనివాస్, సివిల్ హెచ్‌వోడీ డాక్టర్ రామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్స్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి, శివలాల్, మహేష్, పాషా, వెంకటేష్, అటెండర్స్ శ్రీనివాస్, లింగమ్మ పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు



- టపాసులు పేల్చి మిఠాయిలు పంపిణీ

**నవతెలంగాణ-ఉప్పల్**

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ఆధ్వర్యంలో కాలనీవాసులు, కార్యకర్తలతో కలిసి సోమవారం సంబురాలు నిర్వహించారు. టపాసులు పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులను కంగు తినిపించి బండారి లక్ష్మారెడ్డికి అండగా నిలిచిన ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పేర్కొన్నారు. చిల్కానగర్ డివిజన్‌ను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకుపోతామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చిల్కానగర్ డివిజన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

**నవతెలంగాణ-మేడ్చల్**



మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్ తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ పార్టీ గెలుపునకు విశ్రాంతి లేకుండా కష్టపడ్డ మార్కెట్ కమిటీ చైర్మెన్, జెడ్పీటీసీ, ఎంపీపీ, పార్టీ సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు, సొసైటీ చైర్మెన్‌లు, డైరెక్టర్లకు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులకు, నాయ కులకు, కార్యకర్తకు, అభిమానులకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరినీ బీఆర్ఎస్ పార్టీ గుర్తిస్తుందన్నారు. వచ్చే ఐదేండ్లలో పార్టీని మేడ్చల్ నియోజకవర్గంలో మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. మల్లారెడ్డికి మేడ్చల్ మండలం తరపున శుభాకాంక్షలు తెలిపారు.

# డిజైనర్స్ పేరు వింటే మళ్లీ రావాలనిపిస్తోంది

- సినీ నటి, నిర్మాత లక్ష్మి మంచు
- గ్లామ్ పరిశ్రమ పోస్టర్ ఆవిష్కరణ
- హైటెక్స్ వేదికగా 8, 9 తేదీల్లో నిర్వహణ




**నవతెలంగాణ-సిటీబ్యూరో**

మహిళల మనుసును దోచే అన్ని రకాల అద్భుతమైన ఫ్యాషన్, ఆభరణాల ఎగ్జిబిషన్ సంబంధించిన గ్లామ్ పరిక్రమ లేబుల్‌ను తెలుగు నటి, నిర్మాత లక్ష్మి మంచు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం రాడిసన్ బ్లూ హెూటల్‌లో గ్లామ్ పరిక్రమ ఎగ్జిబిషన్ నిర్వాహకులు సోనా చత్వానీ, లలితా జార్జ్, మల్లికా రాణి సెట్టి, శోభా సుధాకర్ నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ హైటెక్స్ వేదికగా ఈ నెల 8, 9 తేదీల్లో జరగనుంది. ఈ లేబుల్ లాంచ్ ఈవెంట్‌లో నటి లక్ష్మి మంచు మాట్లాడుతూ మహిళలకు సంబందించిన ఫ్యాషన్, ఆభరణాలు, లైఫ్‌స్టైల్ అందుబాటులో ఉంటాయన్నారు. నిర్వాహకులు చెప్పినట్టుగా ఇక్కడికి వచ్చే డిజనర్స్ పేర్లు వింటుంటే తాను ఎగ్జిబిషన్ సమయంలో మళ్లీ వస్తానని తెలిపారు. మహిళలు మారుతున్న లైఫ్‌స్టైల్‌కు అనుగుణంగా, వారికి ఇష్టమైన ఫ్యాషన్, ఆభరణాలను ఎంపిక చేసుకోవచ్చన్నారు. గ్లామ్ పరిక్రమ ఎడిషన్ 1 కోలాహలంగా ఉంటుందని, అత్యుత్తమమైన వాటిని ప్రదర్శించే 150 స్టాల్స్‌ను కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ తాము నిర్వహిస్తున్న ఈ మొట్టమొదటి ఎగ్జిబిషన్‌లో అన్ని వయసుల వారికి అనుగుణమైన ఫ్యాషన్ డిజైనర్ ఉత్పత్తులను తీసుకురానున్నమనీ, కంచి, పైత్ని, పటోలా, బెనారస్, భుజ్ వంటి ప్రసిద్ధ ప్రాంతాల నుంచి నేత కార్మికులను ఒకచోట చేర్చి, విభిన్న వస్త్రాలను ప్రదర్శిస్తుందని అన్నారు.

# మల్లారెడ్డికి, మర్రి రాజశేఖర్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



**నవతెలంగాణ-శామీర్‌పేట**

అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ ఎమ్మెల్యేగా మల్లారెడ్డి, మొదటిసారిగా మల్కాజిగిరి ఎమ్మెల్యేగా మర్రి రాజశేఖర్‌రెడ్డిలు విజయం సాధించిన సందర్భంగా సోమవారం ఉమ్మడి శామీర్‌పేట మండలం బీఆర్ఎస్ నాయకులు నగరంలోని వారి స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఎంపీపీ దాసరి ఎల్లూభాయిబాబు, ఎంపీటీసీలు సగ్గు శ్రీనివాస్ యాదవ్, అశోక్, ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి బీఆర్ఎస్ జిల్లా నాయకులు మహ్మద్ అఫ్జల్‌ఖాన్, ఉప సర్పంచ్ నర్లరమేష్ యాదవ్ , సీనియర్ నాయకులు రాజిరెడ్డి, దండుగుల మైసయ్య, షేక్ చాంద్ పాషా, వంగ వెంకట్ రెడ్డి, వంగ నర్సింహ రెడ్డి, వార్డు సభ్యులు సత్యనారాయణ, వజ్జల మురళీ, నవీన్ ముదిరాజ్, రవీందర్, దూడల శ్రీకాంత్‌గౌడ్, ఉప్పలయ్య, వాసు, గొలుసుల విష్ణు, బత్తిని చందర్‌గౌడ్, శేఖర్, సుధాకర్, గాజుల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# గెలిచినా.. ఓడినా.. ప్రజలతోనే నా ప్రయాణం

- మేడ్చల్ నియోజకవర్గం ప్రజలకు రుణపడి ఉంటా
- ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా
- బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి గెలుపు గెలుపే కాదు
- డబ్బు, మద్యం, అధికార అహంతో నెగ్గిండు
- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్‌రెడ్డి

**నవతెలంగాణ-ఘట్కేసర్**



ఎన్నికల్లో గెలిచినా.. ఓడినా.. ప్రజలతోనే నా ప్రయాణం అని మేడ్చల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఘట్కేసర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..అధిష్టానం తనపై నమ్మకంతో టికెట్ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అండగా నిలిచిన మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు, తన వెంట నడిచిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి మద్యం, డబ్బు విపరీతంగా పంచిపెట్టి నెగ్గారని పేర్కొన్నారు. ఆయనది గెలుపు గెలుపే కాదన్నారు. తనకు టికెట్ కేటాయింపులో ఆలస్యం అయినందున అందరిని కలవలేకపోయానని చెప్పారు. అయినా ప్రజలు ఆదరించి 50 వేలకుపైగా ఓట్లు వేసి ధర్మం వైపు నిలబడ్డారని పేర్కొన్నారు. వాళ్లకు ఎప్పటికీ రుణపడి ఉంటానని చెప్పారు. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**నవతెలంగాణ-మేడ్చల్**

మండల పరిధిలోని పూడూరులోని అయ్యప్ప స్వామి ఆలయంలో వార్డు సభ్యులు ఇటబోయిన శశికుమార్ యాదవ్ గురుస్వామి 18వ మహాపడి పూజను కన్నుల పండుగగా నిర్వహించారు. సోమవారం ఉదయం అర్చకులు వెంకటేశ్‌శర్మ బృందం మంత్రోచ్చరణల మధ్య శశికుమార్ గురుస్వామి మణికంఠుడికి అభిషేకాలు, పూజలు నిర్వహించి 18 మెట్ల పడి వెలిగించారు. గురుస్వాములు రాజేశ్వర్, మాధవచారి, మల్లారెడ్డిలు 18వసారి శబరియాత్ర చేస్తున్న శశికుమార్ గురుస్వామికి ఆశీర్వాచనలు అందించి నారికేళ మొక్క, మంత్రదండాన్ని అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాబు యాదవ్, నాయకులు సోమేశ్ యాదవ్, కిట్టుయాదవ్, వార్డు సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అనాథలు, నిరాశ్రయులకు ఔషధాలు పంపిణి

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో ఫుట్‌పాత్‌ల మీద జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతులవారు వివిధ రుగ్మతులతో ఇబ్బంది పడుతున్న వారికీ ఔషధాలు అందించి, దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేసినట్టు స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు వై. సంజీవకుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడే ప్రభుత్వం ఈ అనాథలు, నిరాశ్రయులకు ఆశ్రయం కలిపించి వారిచే కుటీర పరిశ్రమలలో శిక్షణ అందించి నిష్ణాతులుగా తీర్చిదిద్ది వాళ్ళతో స్వయం ఉపాధి కేంద్రాలను నెలకొల్పి అనాథలు, నిరాశ్రయులు లేని రాష్ట్రంగా మార్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: HAYATHNAGAR**
**O.S.No. 880 of 2023**

**Between:-**
1. Dina Basheer, W/o. Mohammed Basheer Ahmed, Age : 54 years, Occ: House wife
2. Hibah Basheer Mohammed, D/o.Mohammed Basheer Ahamed, Age : 20 years, Occ: Student
3. Hina Basheer Mohammed, D/o.Mohammed Basheer Ahamed, Age : 18 years, Occ: Student
4. Mohammed Mishael Basheer, S/o.Mohammed Basheer Ahamed , Age : 11 years, Occ: Student,

All are R/o.H.No.5-2-194 Plot No. 140, Gandhi Nagar, Maruthi Nagar,Vanasthalipuram, Ranga Reddy District-500070.

......Plaintiffs

AND

1. The Tahsildar-Hayathnagar Mandal, Office at Hayathnagar, Ranga Reddy Dist.
2. To Whom So Ever It May Concern

.....Defendants

Take notice that the Plaintiffs filed the above suit for declaration declaring them as the Legal heirs and successors of deceased Mohammed Basheer Ahmed, who died on 29-8-2022 and the said case is stands posted to 13-12-2023. If any person or persons having any objections or claims they may appear on **13-12-2023 at 10:30 a.m.** either in person or through Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

**SCHEDULE OF PROPERTY**

All that House bearing No.5-2-194 consisting of Ground + First floor with constructed area of 1035 Sq. feets on each floor totaling 2070 Sq. feets on plot No.140, admeasuring 200 Sq.Yards equivalent to 167.20 Sq.Meters. forming part of Survey No.179, Near Akhilandeswari Nagar, situated at SAHEB NAGAR KALAN Village, hayathnagr Revenue Mandal, Ranga Reddy District, under Ward No.5, Block No. 2, of L.B. Nagar Circle, Greater Hyderabad Municipal Corporation, Registration Sub-District, VANASTHALIPURAM and bounded by:-

**NORTH** : 25 ft., Wide Road ;
**SOUTH** : Plot No. 135 ;
**EAST** : Plot No. 139 ;
**WEST** : Plot No. 141 ;

**(BY ORDER OF COURT)**
**N. VAMSHEEKRISHNA**
**(Advocate)**
Plot.No.283/A, Prashanthnagar, Vanasthalipuram
Phone No.9848843745.

**IN THE COUR OF THE III ADDITIONAL SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT SECUNDERABAD**
**O.S.NO. 34 OF 2020**

**Between :-**
M/s Sreepathi Lab Private Limited

...Plaintiff

AND

M/s New India Assurance Co Ltd

.....Defendant

To
M/s New India Assurance Co Ltd, rep. by its Legal Manager, having its Hyd Regional office at, New India Bhavan, Plot.No.1,2 & 3, Habsiguda, Uppal
Hyderabad 500 007

.....Defendant

WHEREAS the above named Plaintiff above named has instituted a suit against you for "Recovery of Money" for Rs.22,00,000/- you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 21th day of DECEMBER 2023 at 10-30 AM answer the claim, and further you are hereby directed to file within 30 days of Service of this Summon a written statement of your defense and to produce on the said day all documents in your possession or power upon which you base your defense.

TAKE notice that in default of your appearance and to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.

**By Order of the Court.**
**K.S. KUMAR**
**Advocate**
10-1-626/A, West Marredpally
Secunderabad-500026,
Mobile No. 9966971155

## CAUTION NOTICE

It is hereby informed to all the general public that my Client THOUTI REDDY RADHIKA W/O SRI PURU RAV, Aged about 50 years, Occ: Employee, temporarily residing at USA now REP BY her GPA THOUTIREDDY KOUNDINYA R/O H.NO.2-2-1075/2A Baghamberbpet Hyderabad-500013 had filed a Suit FOR PERPETUAL INJUNCTION AND ADINTERIM INJUNCTION PENDING DISPOSAL OF MAINS SUIT in O.S.No.925 of 2022 on the file of Hon'ble II ADDL JUNIOR CIVIL Judge cum VI METROPOLITAN MAGISTRATE MEDCHAL MALKAJGIRI DISTRICT AT LB NAGAR, against 1) SMT G. TARA w/o late Yellaiah 2) SMT. Anjamma w/o J. Komaraiah 3) MR.Sudhakar C/O Tara 4)MR.Kumar C/O Anjamma, All are R/O H.NO.11-3-366/41/1/6, Srinivas Nagar, secundrabad-500061. 5) MR.G. Jagdishwar Reddy R/o H.NO.3-54,Vijyapuri colony near Gandhi Statue Uppal pin-500039

While the matter stood thus, my Client has reliably learnt that some of the third parties are trying to buy the property which is the subject matter for the suit. Therefore, the general public is hereby cautioned not to deal, transact, purchase with the Suit Property mentioned below as;All that the house bearing NO 3-128/16/23 on Plot Nos23,24,25. Site -c in survey NO-243 part, AD,measuring 678 sq yards or 566.80sq meters, situated at Shanti Nagar UPPAL BAGAYATH VILLAGE MEDCHAL MALKAJGIRI DISTRICT.

In spite of this Caution Notice; if anybody deals/transacts or purchases the Suit Property then they will be doing so at their own risk and peril and my Client shall not be held responsible. In addition to that, they may also come under the purview of contempt of court in such event of any transaction in respect of Suit Property.

**DR C.N. REDDY**
**MD.NAVAB GIS MOHIUDDIN**
**ADVOCATES & ASSOCIATES**

**IN THE COURT OF THE HON'BLE Vth ADDL DISTRICT & SESSIONS JUDGE: RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR**
**O.S. No. 1298 OF 2018**

**Between;**
M.Sridhar AND ANOTHER

.....PLAINTIFFS

AND

Mrs.Achanta Sai Padmaja, Through GPA holder & 2 others

.....DEFENDANTS

To:
Mrs.Achanta Sai Padmaja W/o. A.Srikanth, Aged about 50 years, Occ: Business, R/o.D.No.2-2-11/2 (A4), D.D.Colony.HYDERABAD-13 Represented by GPA Holder. A. P. Rao S/o A.Kotaiah

[DEFENDANT NOO.1]

Please take notice that the Plaintiffs herein were filed the present Suit for Specific performance of contract dated **06.02.2018** to act against the Defendants, thereby the Hon'ble Court was pleased to order summons of notices to the Defendant No.1 i.e. Mrs. Achanta Sai Padmaja by way of this publication.

Therefore, the Defendant No.1 i.e. Mrs. Achanta Sai Padmaja or any other person(s) affected and have any objection must have to appear either in person or through Counsel before the Hon'ble Vth Addl. District & Sessions Judge, Ranga Reddy District, at L. B. Nagar, on the next date of hearing i.e. on **15-12-2023, at 10.30 a.m.** with all relevant grievances, failing which matter will be decided as per the record available.

**(AS PER THE ORDERS OF THE HON'BLE COURT)**

**Sd/-**
**SRICHARAN TELAPROLU.**
**M. SHIVA KUMAR,**
**PADDAKULA PAPAIAH,**
**B. HARIBABU,**
**ADVOCATES,**
Flat No. 202, Classic Emrald Appartment, Durga Nagar, Panjagutta, HYDERABAD - 082.
Cell: 9949925057

**IN THE COURT OF THE XVII SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD**
**O.S. No. 109 of 2023**

**Between:-**
ఎం. మాధవి

.....వాది

మరియు

పి. సంతోష్ కుమార్ మరియు 2 ఇతరులు

.....ప్రతివాదులు

నోటీసు

To,
పి. సంతోష్ కుమార్
(ప్రతివాది నెం.1)
S/o. సాయన్నగౌడ్, వయస్సు : సుమారు 45 సంవత్సరాలు, Occ: వ్యాపారం,
R/o. H.No.13-6-437/A/63, ఇందిరా నగర్, ఖదర్‌బాగ్, హైదరాబాద్ - 500 008
అలాగే
R/o. H.No.8-1-273/B/4,
ద్వారకా నగర్, షేక్‌పేట, గోల్కొండ, హైదరాబాద్ - 500 008

సర్,

దయచేసి పైన పేర్కొన్న వాది పైన పేర్కొన్న కోర్టులో మీకు మరియు ఇతర ప్రతివాదులకు వ్యతిరేకంగా నిర్దిష్ట పరితీరు దావాను దాఖలు చేశారని మరియు పైన సూచించిన కోర్టు ముందు 18.12.2023 ఉదయం 10.30 గంటలకు మీ హాజరు కోసం పోస్టు చేయబడిందని గమనించండి. మీరు పైన పేర్కొన్న దావాలో 18.12.2023 ఉదయం 10.30 గంటలలోపు పైన సూచించిన కోర్టు ముందు హాజరు కావడంలో విఫలమైతే, మీరు లేనప్పుడు పై దావా విని నిర్ణయం తీసుకోబడుతుందని దయచేసి గమనించండి.

// కోర్టు ఆదేశం ప్రకారం //

అమోల్ రాజేశ్వరకర్
న్యాయవాది
H.No.5-97, రోడ్ నెం. 11, భవానీ నగర్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500060

**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT SURYAPET**
**O.S.No. 66 OF 2018**

BETWEEN:
Velidandi Somaiah @ Somi Reddy, S/o. Veeraiah @ Veera Reddy, Age: 54 years, Occ: Agriculture & Private Job, R/o: Velchala Village, Thirumalagiri Mandal, present R/o: Gopalapuram Village,Hanmakonda Mandal, Warangal Urban District.

....Plaintiff

AND

1.Velidandi Sathi Reddy, S/o. Veeraiah @Veera Reddy, Age: 60 years, Occ: Agriculture.
2.Velidandi Prabakar Reddy, S/o. Sathi Reddy, Age: 36 years, Occ: Private Job.
3.Velidandi Karunakar Reddy, S/o. Sathi Reddy, Age: 36 years, Occ: Private Job.

All are N/o: Velchala Village, Thirumlagiri Mandal, present R/o: H.No.46-511, Bhagathsingh Nagar, Chinthal, HMT Road, Hyderabad-500054.

....Defendants

**NOTICE**

Please take notice that in the above matter the plaintiff had filed case against you(defendants No.1 to 3, for partition and separate possession of your joint family properties and the same is posted for your appearance on 05-01-2024. You are advised to appear on 05-01-2024 at 10-30 a.m., before the above said Hon'ble Court either in person or through your Advocate, Otherwise the matter will be heard and decided as per law.

// BY THE ORDER OF THE COURT//
**BAGALA NARASIMHA**
Advocate,Suryapet.

**IN THE COURT OF THE HON'BLE PRINICIPAL SENIOR CIVIL JUDGE: AT BHONGIR**
**I.A.NO. 1 OF 2022**
**IN**
**O.S.NO. 126 OF 2016**

BETWEEN:
P.Yashaskar Reddy

...PETITIONER/PLAINTIFF

AND

P.Janardhan Reddy died & Others

...RESPONDENTS/DEFENDANTS

Orsu Renuka W/o. Narsimha @ Narsaiah, age 42 years, Occ: House wife, R/o. H.No. 23-2-591/2, HMT hills, near Ramalayam Temple, Opp: JNTU, Medchal-Malkajgiri Dist.

...RESPONDENTS/PROPOSED DEFENDANT NO.8

**NOTICE**

Take notice that the above said case I.A No.1 of 2022 is filed under order 1 rule 10 CPC against you to implied as one of the defendant and consequential amendments and you are intentionally avoiding to receive the court notice by court and R.P.A.D as such court ordered to publish your notices in daily paper.

Hence please take notice that above said I.As are posted for your appearance on 26-12-2023 at 10.30 AM for your appearance and if you failed to appear either personally or through an advocate on above said date, you will be set exparte and matter will be decided as per law. Hence this notice for your information.

// BY ORDER OF THE COURT//
**VANCHA DAMODAR REDDY**
Advocate,Bhongir.
Cell:9848583919.

**IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE, CUM VI METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: LB NAGAR**
**O.S.NO. 925 OF 2022**

**BETWEEN:-**
THOUTIREDDY RADHIKA REP BY GPA THOUTIREDDY KOUNDINYA

..... PLAINTIFF

A N D

SMT.G.TARA AND 4 OTHERS

.....DEFENDANTS

**N O T I C E**

Please take notice that the Plaintiff herein had filed the above suit for PERPETUAL INJUNCTION AND AD INTERIM INJUNCTION The above case is posted to 13.12.2023 by the Hon'ble Court for your appearance in the main suit.

Hence make it convenient to appear before the Hon'ble Court on **13.12.2023** at 10:30 a.m. either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law.

Hence, this NOTICE,

**[BY ORDER OF THE COURT]**
**DR. C.N REDDY**
**MD .NAVAB GIS MOHIUDDIN**
**ADVOCATES**
**& ASSOCIATES**

**IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD**
**O.S. No. 104 of 2020**

**Between:**
M/s.Shiv Shakti Steel Tubes

.....Plaintiff

And

M/s.Unique India Constructions Pvt Ltd

.....Defendants

To,
1.M/s.Unique India Constructions Pvt Ltd,Survey No.67, Plot No.82, Sinman Signature, 5th floor, Jubilee Enclave, Madhapur, Hyderabad, Telangana.
2.Sri Nikhil C.Jain,Survey No.67, Plot No.82, Sinman Signature, 5th floor, Jubilee Enclave, Madhapur, Hyderabad, Telangana.
3.Ms.Apeksha Jain,Survey No.67, Plot No.82, Sinman Signature, 5th floor, Jubilee Enclave, Madhapur, Hyderabad, Telangana.

Please take notice that the above said O.S. has been filed by the Plaintiff seeking Recovery of Amount. The Hon'ble Court has posted the above said matter on **07.12.2023** for your appearance, if any. Please appear at **10:30 A.M.** before the above-mentioned court on **07.12.2023** with any objections failing which the above said matter will be decided in you absence and on merits.

**(By Order of Hon'ble Court)**
**Sd/-**
**Ashish Samat -**
**Advocates**
H.No.1-8-54/1/1 Second Floor, Above Pharma Plus, P.G. Road, Secunderabad 500009
Ph +919885085951 / 04040264805

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా క్రింద పేర్కొన్న నా క్లయింటు ఆయనటువంటి శ్రీ తుంగ రవి, తండ్రి: కీ॥శే॥ శ్రీ తుంగ రాజం, నివాసము: H.No.42/400, Flat No.301, Shreyans Shubham Apartments, Jawaharnagar colony, Moula-Ali, Hyderabad-500040 తెలంగాణ (ఆదార్ నెం:198725973012) వారి యొక్క ఆస్తికి సంబంధించినటువంటి లింక్ డాక్యుమెంటు నెం:6835/2019, తేది:13.09.2019 ఎస్.ఆర్.ఓ, మల్కాజిగిరి, తేది:27.11.2023 రోజున ఉదయం 11:00 గం॥ల సమయంలో మౌలాలి నుండి మల్కాజిగిరి, ప్రయాణం చేస్తూండగా మార్గమధ్యములో పైన తెలిపిన డాక్యుమెంట్లు పోగుట్టుకొని యున్నారు. ఇట్టి డాక్యుమెంటు పై ఎటువంటి అక్రమ లావాదేవీలు జరిపినా, మా క్లయింటు తీసుకొని క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని తెలియజేయడమైనది మరియు ఇట్టి డాక్యుమెంటు ఎవరైనా తీసుకువచ్చి ఇచ్చిన యెడల వారికి తగిన నగదును బహుమతిగా ఇవ్వడం జరుగుతుంది.

ఆస్తి వివరములు :

ప్లాట్ నెం: 301, ఇ.నెం:42/400, శ్రేయాన్స్ శుభమ్ అపార్ట్‌మెంట్, జవహార్‌నగర్ కాలనీ, మౌలాలి, హైదరాబాద్-500040

మసునూరి హరికృష్ణ
అడ్వకేట్
సెల్:9398925796

**IN THE COURT OF THE XVII SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD**
**O.S. No. 109 of 2023**

**Between:-**
M. Madhavi

.....Plaintiff

And

P. Santosh Kumar and 2 others

.....Defendants

**NOTICE**

To,
P. Santosh Kumar,
(Defendant No. 1)
S/o. P. Sayanna Goud, Aged about 45 years, Occ: Business,
R/o. H.No.13-6-437/A/63,
Indira Nagar. Khaderbagh,
Hyderabad - 500 008
Also R/o. H.No.8-1-273/B/4,
Dwaraka Nagar, Shaikpet,
Golconda, Hyderabad-500 008.

Sir,

Please take notice that the above named Plaintiff has filed specific performance suit against you and other defendants before the above referred court and same is posted on 18.12.2023 for your appearances at 10.30 AM before the above referred Court. Please take note that if you fail to appear before above referred court on **18.12.2023** by 10.30 AM in above suit then the above suit will be heard and decided in your absence.

**//By Order of the Court//**
**(AMOL RAJESHWARKAR)**
**Advocate**
H.No.5-97, Road No. 11,
Bhavani Nagar Colony,
Dilsukhnagar, Hyderabad-500060

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ - మహేశ్వరం - చార్మినార్
మంగళవారం | డిసెంబర్ 05, 2023 | www.navatelangana.com

# ప్రజల విశ్వాసమే గెలిచింది

## కాంగ్రెస్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపిన టీడీపీ అధ్యక్షులు పి.సాయిబాబా



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

'దొరల గడీల పాలన అంతమై బడుల పాలన' వచ్చిందని సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. ఈ ఎన్నికల్లో అహంకారానికి - ప్రజా సమస్యల మధ్య జరిగిన పోరాటంలో, అహం కారం ఓడిపోయిందని, ప్రజల విశ్వాసమే గెలిచిందని సాయిబాబా అన్నారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత ఈ ఎన్నికలలో 'తెలంగాణ ఆత్మగౌరవ ప్రతిక'గా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందన్నారు. విజయానికి టీడీపీ పార్టీ దోహద పడిందన్నారు. కొత్తగా ఏర్పడనున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు పథకాలను అమలుకు కృషి చేయాలని కోరారు. తెలంగాణకు గుదిబండగా మారిన కాళేశ్వరం వంటి అనాలోచితమైన ప్రాజెక్టులు, పథకాలు, వాటిలో జరిగిన అవకతవకలను సరిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంటు టీడీపీ ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగించుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**నవతెలంగాణ-దోమ**

మండల కేంద్రంలోని డీసీఎంఎస్ ద్వారా వానా కాలం (ఖరీఫ్) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..జిల్లాలో 122 వరి ధాన్యం కొనుగోలు కేం ద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల పం డించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర లభించే విధంగా రైతులు తప్పనిసరిగా 17 శాతం తేమను పరిశీ లించుకోవాలన్నారు. సంబంధిత వ్యవ సాయ శాఖ అధికారులు జారీ చేసిన టోకెన్ల ఆధారంగా రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. గ్రేడ్-(ఎ) రకం ధా న్యానికి రూ.2,203/- గ్రేడ్ (బి)-రకానికి రూ. 2,183/- లభిస్తుందన్నారు. అన్ని కొనుగోలు కేంద్రా ల్లో అవసరమైన గన్ని బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తేమను పరిశీలించే యంత్రాలను సమకూర్చామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగింగ్ చేసి ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు రవాణా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సీజన్‌లో జిల్లాలో 2.30 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశ ముందన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, కొను గోలు కేంద్రాల ఇన్‌చార్జీలు, పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఎంఐఎం ఘనవిజయం



**నవతెలంగాణ-సంతోష్ నగర్**

రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలో ఎంఐఎం అధినేత ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆధ్వర్యంలో మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మజీద్ హుస్సేన్, బహదూర్ పురా ఎమ్మెల్యే అహ్మద్ ముబీన్, చంద్రయన్ గుట్ట ఎమ్మెల్యే అక్బర్ ఓవైసీ, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయి నుద్దీన్, చార్మినార్ ఎమ్మెల్యే మీర్ ఝల్ సకార్ అలీ,యకుత్ పురా జాఫర్ హుస్సేన్‌లు ఘన విజయం సాధించారు. పలు నియోజకవర్గంలో ఎంఐఎం కార్యకర్తలు సభ్యులు నాయకులు అధ్యక్షులు ఎంఐఎం ఆక్టివ్ మెంబర్స్ పాల్గొని బైక్ భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంఐఎం గెలిపే దిశగా ఎదురులేని జెండాగా ఎంఐఎం పార్టీ ఐక్యత సమన్వయతో ముందుకు వెళుతుందన్నారు మాట ఇచ్చారంటే ఆ కట్టుబడి అదే జెండా అదే పార్టీ అదే గెలుపు హైదరాబాద్ నగరంలో ఎదురులేదని చరిత్రలోనే నిలిచిపోవా లన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కార్పొ రేటర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, అభిమానులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

**నవతెలంగాణ-సంతోష్ నగర్**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చినందుకు కాంగ్రెస్ చంపాపేట్ డివిజన్ సీనియర్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ క్యాంపెనింగ్ కమిటీ చైర్మెన్ మధు యాష్కి గౌడ్‌కి, ఎల్బీనగర్ ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్‌కి గోపాల్ ముదిరాజు జ్ఞాపకను అందజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయినందున శుభాకాంక్షలు తెలియజేశారు. కార్తీక్ ముదిరాజ్, దీపక్ ముదిరాజ్, అర్జున్, రాహుల్, రంజిత్ గుప్తా, జంగయ్య గౌడ్, ఆల వెంకటరెడ్డి ప్రసాద్, రామ్ గౌడ్, సుబ్రహ్మణ్యం పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# సబితమ్మ గెలుపుతో ఆర్కేపురంలో సంబరాలు

**నవతెలంగాణ - చైతన్యపురి**

బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి పటోళ్ళ సబితా ఇంద్రారెడ్డి భారీ మెజార్టీతో గెలవడంతో ఆర్కేపురంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి పెట్టుకుని సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ రెడ్డి, నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ విజయంతో మల్లాపూర్ సంబరాలు



**నవతెలంగాణ-బడంగ్‌పేట్**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించటంతో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్, మల్లాపూర్ గ్రామాల్లో విజయోత్సవ సంబరాలను కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరుపుకున్నారు. మాజీ జెడ్పిటిసి, బీ బ్లాక్ ప్రెసిడెంట్ బంగారు సత్యనారాయణ, కాంగ్రెస్ జల్ పల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు అహ్మద్ బాం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వంగేటి మధుసూదన్ రెడ్డి, నాయకులు, జంపయ్య, బాలు నాయక్, సాదిక్, మాజీ ఎంపీటీసీ జంగయ్య,సతీష్ గౌడ్, భాస్కర్, శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ మహేందర్,ఆంజనేయులు శ్రీధర్, చారి, శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబిత ఇంద్రా రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ

**నవతెలంగాణ - చైతన్యపురి**



మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని సోమవారం బీఆర్ఎస్ ఆర్కే పురం డివిజన్ ఉపాధ్యక్షులు ఎండీ జాహీద్, ముచ్చింతల జగన్‌లు శ్రీనగర్ కాలనీలోని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో వందలాది కోట్ల రూపాయలతో అభివద్ధి పనులు చేశారని, ఆ అభివద్ధి పనులే మంచి మెజార్టీతో గెలిపించాయన్నారు. ఎవరిని కుట్రలు చేసినా సబితమ్మ విజయాన్ని అడ్డుకోలేకపోయారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న సబితా

**నవతెలంగాణ-బడంగ్‌పేట్**



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే లుగా నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే ల సమావేశంలో మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. 5వ సారి ఎమ్మెల్యేగా గెలుపొందిన సబితమ్మను ఈ సందర్భంగా కేటీఆర్ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. యువ నేత కార్తీక్ రెడ్డితో పాటు పెద్ద ఎత్తున మహేశ్వరం నియోజకవర్గ పార్టీ శ్రేణులు కేటీఆర్ ను కలిశారు.

# గుర్రం డెక్కను వేగవంతంగా తొలగించాలి

**నవతెలంగాణ-సంతోష్ నగర్**



సరూర్ నగర్ పరిసరాలలో గుర్రం డెక్క విపరీతంగా పెరగడంతో కాలనీలలో విపరీతమైన దోమల సమస్య నెలకొంది. ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి, ఎటమాలజీ డిపార్ట్మెంట్‌తో ప్రత్యేకమైన సమావేశం నిర్వహించి గుర్రం డెక్కను వేగ వంతంగా తొలగించాలని ఆదేశించడంతో సోమవారం సరూర్ నగర్ పరిసరాలలో గుర్రం డెక్కను తొలగించారు. కార్పొరేటర్ పనులను పరిశీలించారు. వేగవంతంగా గుర్రం డెక్కను తొలగించాలని ఎటమాలజీ డిపార్ట్మెంట్ ఏఈ భారతి సూచించారు. కార్యక్రమంలో కాలనీ అసోసి యేషన్ సభ్యులు, సర్వేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి సన్మానం

**నవతెలంగాణ -ఎల్బీనగర్**



ఎల్.బి.నగర్ నియోజకవర్గ శాసనసభ్యులుగా మరోసారి విజయం సాధించిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని నియోజకవర్గ పరిధిలోని పలువురు సన్మానించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి అన్ని డివిజన్‌ల నుంచి ప్రజలు, అభిమానులు తరలి వచ్చారు. పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివద్ధి చేస్తామని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | డిసెంబర్ 05, 2023 | www.navatelangana.com

## చేవెళ్ల ఎమ్మెల్యేను కలిసిన మిర్జాగూడ సర్పంచ్, వార్డు సభ్యులు



**నవతెలంగాణ-శంకర్‌పల్లి**

శాసనసభ ఎన్నికలలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మూడవసారి గెలుపొందడంతో సోమవారం మండలం లోని మిర్జాగూడ గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి ఎమ్మెల్యే స్వగ్రామమైన చించల్ పేటకు వెళ్లి ఆయనకు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, వార్డు సభ్యులు వై.ప్రవీణ్ కుమార్, వై.చిట్టెమ్మ, శారద, గోపాల్ నాయక్, నాయకులు ఒగ్గు మల్లేష్, అంజయ్య, రవి, రాజు, బాల్‌రాజ్‌గౌడ్, రమేష్, కిరణ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్ పేట నియోజకవర్గం నుంచి ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ను ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలియజేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్ సభ్యులు భానుదాస్ , శివకుమార్, తదితర నాయకులు.

నవతెలంగాణ-అంబర్‌పేట



మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్నికైన పట్టోల సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరాం కాలనీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భూషణ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులతో కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి బోకేను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-బడంగ్ పేట్



మహేశ్వరం నియోజకవర్గం మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే పట్లోల సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గుడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుపాన్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్ పేట్

# క్యాబినెట్‌లోకి నగర నేతలకు అవకాశం..?







### హ్యాండ్‌కు షాకిచ్చిన నగర ఓటర్లు

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ఇదిలావుంటే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రమంతటా మంచి ఫలితాలు సాధించింది. కానీ హైదరాబాద్ జిల్లాలో మాత్రం ఆ పార్టీకి గట్టి షాక్ తగిలింది. జిల్లాలోని మొత్తం 15 అసెంబ్లీ సెగ్మెంట్‌ల్లో ఏ నియోజకవర్గంలోనూ పార్టీ పెద్దగా ప్రభావం చూపలేక పోయింది. ఎంఐఎం పోటీ చేసిన ఏడు స్థానాలను మినహాయించినా.. కాంగ్రెస్ వేవ్ నేపథ్యం లో మిగిలిన ఎనిమిది స్థానాల్లో ఆపార్టీ అభ్యర్థులు గెలుస్తారని అంచనా వేశారు. ఒకటి రెండు మినహా.. పార్టీ బలంగా ఉన్న ఖైరతాబాద్, ముషీరాబాద్, జూబ్లీహిల్స్, కంటోన్మెంట్, అంబర్‌పేట్, సనత్‌నగర్ నియోజక వర్గాల్లో ఆ అభ్యర్థుల గెలుపు తథ్యమని భావించినప్పటికీ.. ఘోరంగా ఓటమిపాలయ్యారు. గోషామహల్, సనత్‌నగర్, అంబర్ పేట్, కంటోన్మెంట్‌ల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఏ రౌండ్‌లోనూ తమ ఆధి పత్యం చూపించలేకపోయారు. మొత్తంగా రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి బలంగా వీచినప్పటికీ హైదరాబాద్ జిల్లాలో పార్టీ అభ్యర్థులు ప్రభావం చూపలేకపోవడం చర్చనీయాంశంగా మారింది.

### అలా మంత్రి వర్గంలోకి..!

జంటనగరాల పరిధిలో బీఆర్ఎస్, ఎంఐఎం చేరు ఏడు స్థానాలను గెలుచుకోగా.. బీజేపీ పార్టీ ఒక్క స్థానాన్ని గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇక్కడ చతికిలపడింది. జిల్లా నుంచి ఒక్క అభ్యర్థి కూడా గెలుపు తీరాలకు చేరకపోవడంతో కొత్తగా ప్రభుత్వంలో చోటు దక్కే అంశం హట్ టాపిక్‌గా మారింది. భవిష్యత్తులో పార్టీ బలోపేతం కావాలన్నా.. పరిపాలన సౌలభ్య కోస మైనా హైదరాబాద్ నుంచి ఒకరిద్దరు మంత్రులకు ప్రాతినిధ్యం కల్పించాల్సిందే. ఇప్పటి వరకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో నగర మంత్రులుగా తలసాని, మహమూద్ అలీ ఉన్నారు. ఇందులో మహమూద్ అలీ ఎమ్మెల్సీగా ఉండి మంత్రి పదవిని దక్కించుకున్న విషయం తెలిసిందే. నూతనంగా ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వంలో నగరానికి ప్రాతినిధ్యం కల్పించే అంశంలోనూ ఇదే తరహా ఫార్ములాను ఉపయోగించనున్నారని సమాచారం. అయితే తొలి విడత మంత్రివర్గ కూర్పులో ఇందుకు అవకాశం లేకున్నా.. రెండో విడతలో చోటు కల్పించ వచ్చునని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## ఎమ్మెల్యేను సన్మానించిన వడ్డెర సంఘం..



**నవతెలంగాణ-హాయత్ నగర్**

ఎల్‌బినగర్ నియోజకవర్గ నూతన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని ఆయన నివాసంలో వడ్డెర సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు భీమ్ రాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానిం చారు. ఆయన వెంట మోకాస్ భీమ్ సేనా, మగాస్ మారే, గొడ్డలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను సన్మానించిన మహిళ అధ్యక్షురాలు

ఎల్‌బినగర్ నియోజకవర్గానికి చెందిన నూతనంగా ఎన్నికైన దేవి రెడ్డి సుదీర్ రెడ్డి ని సోమవారం ఆయన నివాసంలో బీఆర్ఎస్ మన్సూరబాద్ మహిళ డివిజన్ అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు.

## పెద్ద అంబర్‌పేట్‌లో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

**నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్**

ఇబ్రహీంపట్నం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మల్‌రెడ్డి రంగారెడ్డి విజ యం సాధించడంతో పెద్ద అంబర్ పేటలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు, స్థానిక కౌన్సిలర్లు పసుల రాజేందర్, పండుగల జయశ్రీ రాజు ఆధ్వర్యం లో విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ అభి వృద్ధి కోరుతూ ప్రజలు మల్‌రెడ్డి రంగా రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. మల్‌రెడ్డి రంగా రెడ్డిని ఆశీర్వదించి 40వేల పై చిలుకు మెజారిటీతో గెలి పించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నేతృత్వంలో మరింత అభివృద్ధి సాధించుటకు ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మళ్లీ ఇందిరమ్మరాజ్యం

- ఇబ్రహీంపట్నంలో మల్‌రెడ్డి రంగారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపు
- ఆరు గ్యారంటీలతో ప్రజల జీవితాల్లో పెను మార్పు
- కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి






**నవతెలంగాణ-మంచాల**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం మంచి పరిణామమని కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజక నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆరుట్లలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మల్ రెడ్డి రంగారెడ్డి గెలిచిన సందర్భంగా ఆరుట్ల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో 6 గ్యారంటీలు అమలుతో ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యంపాలన కొనసాగుతుందన్నారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సారథ్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు రావుల భాషా, గ్రామ కార్యదర్శి దాసరమోనీ రమేష్, మాజీ సర్పంచ్‌లు సుంకరి పాండు, అనంగల్ల యాదయ్య, కిసాన్ సెల్ మండలాధ్యక్షులు కావలి బుగ్గ రాములు, మార సురేష్, చీమర్ల క్రాంతి కుమార్ తదితరులు ఉన్నారు.

ఘంటసాల అపర వాగ్గేయకారుడు

# త్యాగరాజ స్వామి అంశ




**నవతెలంగాణ-కల్చరల్**

విఖ్యాత గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు అపర వాగ్గేయకారుడు త్యాగరాజ స్వామి అంశ అని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్ అన్నారు. అయన జయంతిని ఒక వేడుకగా ఎన్నో సాంస్కతిక సంస్థలు ఆయన మరణించి నలభై ఏళ్లు గడిచినా జరుపుకోవటం విశేషమని ఆయన చెప్పారు శ్రీ త్యాగరాయ గాన సభ లోని ప్రధాన వేదిక పై సుబ్బు మ్యూజిక్ అకాడెమీ నిర్వహణ లో మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 101 వ జయంతి సందర్భంగా పన్నెండు ఘంటల నిర్విరామ గాన లహరి జరిగింది. పలువురు గాయనీ గాయకులు సుమారు వంద పైగా పాటలను మధురంగా గానం చేసి శ్రోతలను ముగ్ధులను చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాధవ పెద్ది సురేష్ పాల్గొని ప్రముఖ రంగస్థల నటుడు గాయకుడు కొమర వోలు శ్రీనివాస రావును ఘంటసాల జీవిత సాఫల్య పురస్కారం బహూకరించి మాట్లాడారు. సంగీతపరంగా ఘంటసాలను మించిన గాయకులు లేరన్నారు ఆయన గళం అక్కినేని నాగేశ్వరరావు నంద మూరి తారకరామారావుల సినీ జీవితం విజయంకు కారణమైందని పేర్కొన్నారు. ఘంటసాల కుటుంబంతో తన కున్న అను బంధాన్ని గుర్తు చేసుకున్నారు. సంస్థ స్థాపకుడు శ్రీధరం రామ సుబ్రహ్మణ్యం మాట్లా డుతూ ఘంటసాల ఎందరికో ఆరాధ్య దైవం అన్నారు. పురస్కార గ్రహీత శ్రీనివాస్ రావు వుత్తమ గాయకుడు ఘంటసాల పాటలను దాదాపుగా అనుకరించి పాడ గల వారని వివరించారు. వేదికపై పలువురు గాయకులను సత్కరించారు.

# వృద్ధ దంపతులపై దాడి

**జగద్గిరిగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు**

**లోకాయుక్తలో ఎఫ్ఐఆర్ కాపీ**

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

వృద్ధ దంపతులపై దాడి హేయమైన చర్య అని.. వృద్ధ దంపతులకు రక్షణ కల్పించాలని గుత్తికొండ జవహర్ లాల్ కోరారు. సోమవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఆయన దాడి ఘటనపై మాట్లాడారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట పి.యస్. పరిధిలోని శంషీగూడ, శిల్పా బందావన్ కాలనీలో వృద్ధ దంపతులు జవహర్ లాల్ (76) శ్రీమతి (71) గత 15 సంవత్సరాలుగా నివాసముంటున్నారు. ఈ కాలనీ హుడా లేవుట్ అని సమాచార హక్కు చట్టం ప్రకారం హెచ్ఎండిఏ, జీహెచ్ఎంసీ వారు కాలనీలోని పార్కు, రోడ్డు జీహెచ్ఎంసీ 2012లో గిఫ్ట్ ఇచ్చారని, వాటిని ప ఎవరైనా వాడుకోవచ్చని లిఖిత పూర్వకంగా ఇచ్చారు. కాని అసోసియేషన్ ఎటువంటి పర్మిషన్ లేకుండా జీహెచ్ఎంసీ వారు తీసివేసిన గేట్లు మరల పెట్టి నెలకి రూ. 6 నుంచి 15 వేల వరకు మెయింటెనెన్స్ వసూలు చేస్తున్నారు. జవహర్లాల్ దీనిపై సి కోర్టుకు వెళ్లగా నెలకు రూ. 1500/- మాత్రమే చెల్లించాలని, అసోసియేషన్‌కి కాలనీకున్న ఆధారాలు సమర్పించాలని 2019లో ఆర్డర్ వేసింది. అలాగే జవహర్ లోకాయుక్తలో కంప్లయింట్ చేశారు. దానిపై స్పందించిన లోకాయుక్త డిప్యూటీ కమిషనర్ వివరణ అడిగారు. డిసి, శిల్పా అసోసియేషన్ ఎటువంటి పర్మిషన్లు లేకుండా అనధికారికంగా గేటు పెట్టారని నిర్ధారణకు వచ్చి గేట్లు తీసివేయాలని నవంబర్ 22వ తేదీన నోటీసు ఇచ్చారు. దీనిపై అసోసియేషన్ కమిటి ప్రెసి డెంట్ నాగేశ్వరరావు కాలనీ వాసులు కొంతమందిని రెచ్చగొట్టి నవంబర్ 25 శనివారం సుమారు 40 మందితో వచ్చి దంపతుల ఇంటిలోనికి జోరబడి కేకలు వేస్తూ భయభ్రాంతులకు గురి చేసి బలవంతంగా కంప్లయింట్ విత్ డ్రా చేసుకుంటున్నట్టు లెటరు తీసుకున్నారు. జవహర్ లాల్ గత ఆరు నెలలుగా గుండెకు సంబంధించి, ఫిల్కి సంబంధించి కాంటినెంటల్, యశోదా హాస్పిటల్లలో ప్రత్యేక ట్రీట్మెంట్‌లో ఉన్నారు. ఈ సంఘటన జరిగి వెంటనే ఆరోగ్యరీత్యా కంప్లయింట్ ఇవ్వలేకపోయారు. సోమవారం వారి స ప్రకారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో కంప్లయింట్ ఇచ్చారు. అలాగే లోకాయుక్తలో ఎఫ్ఐఆర్ కాపీని సమర్పించారు. శిల్పా అసోసియేషన్ కమిటి సభ్యులు, సుబ్బారాయుడు అనే కాలనీ వాసి వల్ల ప్రాణహాని ఉందని కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని వృద్ధ దంపతులకు రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు.

# ఆధ్యాత్మిక సంస్కృతికి మూలం శాస్త్రీయ కళలు



**నవతెలంగాణ-కల్చరల్**

ఆధ్యాత్మిక సంస్కతికి మూలం అనాదిగా వస్తున్న శాస్త్రీయ కళలు అని, సంప్రదాయ నత్యాలు జాతి మహనీయ మహర్షుల వరాలని ప్రముఖ రచయిత్రి, ఆధ్యాత్మిక వేత్త డా.కే. వి కష్ణ కుమారి అన్నారు.నల్లకుంట శ్రీ శంగేరి శంకర్ మఠం శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భారతీయ నత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వాణి నత్య నికేతన్ నత్య గురువు రమా వాణి ఆధ్వర్యంలో పలు నత్యలను కన్నుల పండువగా బాలలు ప్రదర్శించారు.శ్రీ విద్య, జ్యోస్నా, యస్వీత ,వైభవి, హాసిని, మనస్వి, నిహిర, తేజస్విని, రాము, హత్విక్, నమస్వి, ఆద్య, ఉద్విత, దీక్షితశ్రీ, దివ్యశ్రీ, వర్శిత, హరి చందన, రాజేశ్వరి, నమస్వి, దోనిత సాయి, శ్రీని ధి అమూల్య, మ హేశ్వరి, చిన్నారులు, అన్న మయ్య కీర్తన, జతిస్వరం, తిల్లాన, గరుడ గమన, కొండలలో నెలకొన్న, మొదలైన నత్యలను నర్తించారు. శ్రీ శంగేరి శంకర్ మఠం కార్య నిర్వహణా అధికారి కష్ణారావు సౌజన్యంతో జరిగిన కార్యక్రమము లో డా.కే. వి.కష్ణ కుమారి ముఖ్య అతిథిగా యువ కళ వాహిని అధ్యక్షులు లంకా లక్ష్మి నారాయణ సభాధ్యక్షత వహించారు కార్యక్రమంలో ఆకాంక్ష వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి, కన్వీనర్ రఘుశ్రీ, తామ్ర పర్ని కమలాకర భారతి పాల్గొని కళాకారులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందచేశారు.

# దుర్వాసనతో పొంగిపొర్లుతున్న మురుగునీరు



**నవతెలంగాణ-సంతోష్‌నగర్**

హైదరాబాద్ మలక్‌పేట్ నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ వద్ద మురుగునీరు దుర్వాసనతో పొంగిపొర్లుతున్నది. దాంతో వచ్చే వ్యర్థాల దుర్వాసనతో వ్యాపారస్తులు, మార్కెట్ వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దాంతో రైతులు, వచ్చే జనాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 5 నెలలు తరబడి డ్రైనేజీ మురికి నీరు పొర్లుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాటర్ వర్కర్స్, జీహెచ్ఎంసీ మంజూరు చేసి పనులు నత్తనడకల్లో సాగుతున్నాయని విమర్శలు ఉన్నాయి. వాటర్ వర్కర్స్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో నిత్యం డ్రైనేజీ మురుగునీరు రోడ్డు పై పొంగి పొర్లుతూ ప్రవహిస్తుంది. మార్కెట్‌పై ఒక్కసారి ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఎప్పటికప్పుడు మరమ్మత్తు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు అందుబాటులో ఉండటం లేదని ఇక్కడి కింది స్థాయి సిబ్బంది తమకు ఏమీ తెలియదని తప్పించుకుంటున్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు వర్షాలు కురిస్తే వరదనీటితో పొంగిపొర్లి డ్రైనేజీ మ్యాన్ హోల్ మూతలు సైతం పోతాయని అలాంటి సమయాలలో రాకపోకలు సాగించడానికి భయాందోళనలకు గురవుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు స్పందించి తూతూమంత్రంగా చర్యలు చేపడుతున్నారని ప్రాణాలు పోతే తప్ప పట్టవా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు ప్రస్తుతం ఈ మార్గంలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. డ్రయినేజీ పొంగి పొర్లుతున్నడంతో పనులు నిలిచిపోయాయి. వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా వాటర్ వర్క్స్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పొంగి పొర్లుతున్న డ్రయినేజీ సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

# నూతన ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తాం

**టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్**



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సభ్యులం దరికీ టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ము జీబ్) ఉద్యోగుల పక్షాన హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు రానున్న రోజుల్లో నూతన ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశా భావం వ్యక్తం చేస్తూ.. ప్రభుత్వానికి ఎల్లప్పుడూ టీఎన్జీవోస్ యూనియన్ అండగా నిలబడు తుందని ఆయన తెలియజేశారు.



హైదరాబాద్‌లో..
బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్లు | 64,200 | ▲ | 440 |
| 22 క్యారెట్లు | 58,850 | ▲ | 400 |
| కిలో వెండి | 83,500 | | --- |



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

| | |
|---|---|
| ఫారం రేటు | రూ. 88 |
| రిటైల్ (లైవ్) | రూ. 108 |
| స్కిన్‌తో | రూ. 157 |
| స్కిన్‌లెస్ | రూ. 178 |

# కమలంలో లొల్లి

## రాజస్థాన్‌లో వసుంధర రాజే 'బల ప్రదర్శన'...

### సచిన్‌పైలట్‌గా మార్చొదంటూ ఎమ్మెల్యేల ఆగ్రహం





**వసుంధర బలప్రదర్శన ఎందుకు?**

ఎమ్మెల్యేలు వసుంధర ఇంటికి చేరుకుని, ప్రెస్ ముందుకు వచ్చి వసుంధరను సీఎం చేయాలంటూ మాట్లాడుతున్న తీరు చూస్తుంటే ఆమె ఒత్తిడి రాజకీయాలు మొదలుపెట్టారని చెప్పొచ్చు. బీజేపీ నుంచి కొత్తగా ఎన్నికైన జహజ్‌పూర్ ఎమ్మెల్యే గోపీచంద్ మీనా వసుంధర రాజేతో సమావేశమై.. ప్రజలు వసుంధర రాజేను ముఖ్యమంత్రిగా చూడాలను కుంటున్నారని అన్నారు. వసుంధర రాజేను కలిసేందుకు బీవర్ ఎమ్మెల్యే సురేష్ రావత్ కూడా వచ్చారు. వసుంధర ఇంతకుముందు చాలా బాగా పని చేశారని చెప్పుకొచ్చారు. అంతకుముందు జైపూర్‌లోని వసుంధర రాజే నివాసంలోకి అడుగుపెట్టిన బీజేపీ ఎమ్మెల్యే బహదూర్ సింగ్ కోలీ.. వసుంధర రాజే సీఎం కావాలని అంటూనే తాను కూడా పార్టీ నిర్ణయానికే కట్టుబడి ఉన్నానని , హైకమాండ్ తమ మాట వింటుందని చెప్పడం చర్చ నీయాంశమైంది.

**జైపూర్** : ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో సీఎం అభ్యర్థిని ప్రకటించ కుండానే.. బీజేపీ మూడు చోట్ల గెలిచింది. మార్పునకు పట్టం కట్టిన రాజస్థాన్‌లో ముఖ్య మంత్రి ఎన్నిక రగడగా మారుతోంది. యూపీలో యోగిని సీఎం చేసినట్టు.. రాజస్థాన్‌లో నయా ప్రయోగం చేయాలని బీజేపీ భావిస్తోంది. దీనికి వ్యతిరేకంగా వసుంధర రాజే తన ఇంట్లో ఎమ్మెల్యేల సమావేశాన్ని ఏర్పాటు చేయటంతో.. కమలంలో లొల్లి పరాకాష్టకు చేరింది. బీజేపీ అంటే.. క్రమశిక్షణ ఉన్న పార్టీ అని, ఇలాంటి సంస్కృతిని ఎక్కువ కాలం సహించలేమని అధిష్టానం హెచ్చరికలు చేస్తోంది.

మరోవైపు అమాంతంగా 20 మంది ఎమ్మెల్యేలు వసుంధర రాజే ఇంటికి చేరుకోవటం హైకమాండ్‌ను కలవరపరుస్తోంది. వసుంధరకు సీఎంగా పట్టం కట్టేందుకు హైకమాండ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందా.. లేక రాజస్థాన్ మాజీ సీఎం.. నిప్పులు చెరిగేందుకు సిద్ధమయ్యారా అనే చర్చ హాట్ హాట్‌గా సాగుతోంది. ఎందుకంటే కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లేకుండా తన ఇంటి వద్ద ఎమ్మెల్యేల కవాతు నిర్వహించే దమ్ము, ధైర్యం బీజేపీలో ఏ నాయకుడికి లేదు. మరోవైపు సీఎం పదవికి మరో పోటీదారుగా భావిస్తున్న బాల్కనాథ్ ఢిల్లీ చేరుకున్నారు. ఇదిలా ఉంటే వసుంధర బీజేపీలో సచిన్ పైలట్ బాటలో పయనిస్తున్నారా? సచిన్ పైలట్ తన నాయకత్వంలోనే ఎన్నికలు జరిగాయని, కాంగ్రెస్ విజయానికి తానే కారణమని భావించారు. అయితే, ఆయనకు ఎప్పుడూ 20 మందికి పైగా ఎమ్మెల్యేల బహిరంగ మద్దతు లభించలేదు. సచిన్ పైలట్ కాంగ్రెస్‌లో అసమ్మతిగా మారి తన కెరీర్‌లో ఐదేండ్లు ఎలా గడిపారో ఆయనకు మాత్రమే తెలుసు.

**వసుంధరకి ఎలాంటి ఆప్షన్స్ ఉన్నాయి?**

పార్టీపై ఒత్తిడి తెచ్చే స్థాయికి వసుంధర తనను తాను తీసుకెళ్తే.. ఫలితం ఆమెకు అనుకూలంగా వస్తుందన్న ఆశ లేకపోలేదు. ప్రస్తుతం ఆమె ఇంటికి దాదాపు 20 మంది ఎమ్మెల్యేలు వచ్చినట్టు సమాచారం. ఆమె ఇంటికి చేరుకోవడానికి ధైర్యం చూపించిన ఎమ్మెల్యేలు వసుంధరకు గట్టి మద్దతుదారులేనన్నది నిజం. అయితే కాంగ్రెస్‌కు చెందిన 69 మంది ఎమ్మెల్యేలు కలిసి కూడా ఆమెకు మేలు చేయలేరు.

**2024 లోక్‌సభ ఎన్నికలపై వసుంధర ఆశ**

రాజస్థాన్‌లో వసుంధరకు ఇప్పటికీ విపరీతమైన ప్రజా మద్దతు ఉందనడంలో సందేహం లేదు. రాజస్థాన్‌లోని స్థానిక నాయకులలో ఆమె అత్యంత ప్రజాదరణ పొందిన మహిళా నేతగా రాణిస్తున్నారు. ర్యాలీలలో తమ సత్తా ఏంటో చూపారు. రాజ్‌పుత్ కుమార్తె, జాట్ కోడలు, గుర్జార్‌ల సమన్‌ల ఇమేజ్ కారణంగా, ఆమె ప్రతి తరగతిలోకి చొచ్చుకుపోయారు. ఈ కారణంగానే బీజేపీ హైకమాండ్ ఆమెకు పగ్గాలు ఇవ్వకపోగా, ఒంటరిగా ఉండేందుకు కూడా అనుమతించటం లేదు. అయితే ఈ ఎన్నికల్లో వసుంధరలో తన సొంత జిల్లాలో ఏమీ చేయలేకపోయానన్న ఆవేదన వ్యక్తమవుతోంది. ధోల్‌పూర్ జిల్లాలోని నాలుగు సీట్లలో ఒక్కటి కూడా బీజేపీ గెలవలేకపోయింది. అలా వసుంధర టీమ్‌లోని చాలా మంది ముఖ్యమైన నేతలు ఈ ఎన్నికలలో విజయం సాధించలేకపోయారు. వసుంధర ఒత్తిడి తెస్తే 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల వరకు రాజస్థాన్ అధికార బాధ్యతలను పార్టీ ఆమెకు అప్పగించే అవకాశం ఉంది. ఎందుకంటే ప్రస్తుతం బీజేపీ దృష్టి పూర్తిగా 2024 లోక్‌సభ ఎన్నికలపైనే ఉంది. అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ మధ్య జరిగిన పోరుతో రాజస్థాన్‌లో కాంగ్రెస్ ఎలా చీలిపోయిందో, అదే విధంగా వసుంధర రాజే వల్ల బీజేపీ కూడా బలహీనపడాలని ఆ పార్టీ కోరుకోవడం లేదన్నట్టు సంకేతాలిస్తోంది.

## బిజినెస్

### పెరుగుతున్న జీఎస్‌టి వసూళ్లు

- నెలకు సగటున రూ.1.66 లక్ష కోట్లకు చేరిక
- మంత్రి సీతారామన్ వెల్లడి



**న్యూఢిల్లీ** : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు వస్తు సేవల పన్ను (జీఎస్‌టి) వసూళ్లు నెలకు రూ.1.66 లక్షల కోట్లకు చేరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సోమవారం పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభమైన సందర్భంగా లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి రాత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. 2017 జులైలో జీఎస్‌టి ప్రవేశపెట్టినప్పటి నుంచి ప్రతీ ఏడాది పన్ను వసూళ్లు పెరుగుతూనే వస్తున్నాయన్నారు. గడిచిన ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు ప్రతీ నెల రూ.1.50 లక్షల కోట్ల పైనా వసూళు జరుగుతున్నాయన్నారు. గతేడాది తో పోల్చితే 11 శాతం వృద్ధి చోటు చేసుకుంటుందన్నారు. 2022-23లో ప్రతీ నెల సగటున రూ.1.50 లక్షల కోట్లు, 2021-22లో రూ.1.23 లక్షల కోట్లు, 2020-21లో రూ.94,734 కోట్ల చొప్పున ప్రతీ నెల వసూళ్లు జరిగాయన్నారు.

కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మరో ప్రశ్నకు సమాధానంగా చెబుతూ 2021-22లో 30 శాతం, 2022-23లో 22 శాతం స్థూల జీఎస్‌టి వసూళ్లు పెరిగాయన్నారు. వ్యాపారులు స్వయం మదింపు ప్రకారం జీఎస్‌టి చెల్లిస్తున్నారని అన్నారు. ఒకవేళ పన్నులు చెల్లించకున్నా.. తక్కువ చెల్లించినా సంబంధిత వ్యాపారులపై చర్యలు తీసుకునే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ఉందన్నారు. ప్రస్తుత ఏడాది నవంబర్‌లో దేశంలో రూ.1,67,929 కోట్ల వస్తు సేవల పన్నులు (జీఎస్‌టి) వసూళ్లయ్యాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 15 శాతం పెరిగాయి. 2023-24లో జీఎస్‌టి వసూళ్లు రూ.1.60 లక్షల కోట్ల మార్కును దాటడం ఇది ఆరోసారి కావడం విశేషం. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో రికార్డు స్థాయిలో రూ.1.87 లక్షల కోట్ల వసూళ్లు నమోదయ్యాయి.

### బీఎఫ్ఎస్ఐ కాన్లేవ్ 2023లో కొత్త ఆవిష్కరణలు

నవతెలంగాణ- హైదరాబాద్

ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ టెక్నాలజీ (ఐఎంటీ), హైదరాబాద్, బీఎఫ్ఎస్ఐ కన్సార్టియం సహకారంతో 'ఇన్క్లూజివ్ గ్రోత్ కోసం ఇన్నోవేషన్స్' అనే నేపథ్యంతో బీఎఫ్ఎస్ఐ కాసవ్ మొదటి ఎడిషన్ ను విజయవంతంగా నిర్వహించింది. భారతదేశం 2027 నాటికి 5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించడానికి సిద్ధంగా ఉంది. దీనికి ప్రభావవంతమైన ఆవిష్కరణలను చేయాల్సి ఉంటుందని కాన్ క్లేవ్ నొక్కిచెప్పింది. ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (మనీలా), ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్మెంట్ అథారిటీ, బంధన్ బ్యాంక్, జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సక్సీడ్ ఇన్నోవేషన్ ఫండ్ ప్రతినిధులతో సహా ప్రముఖ వక్తలు, ప్రతినిధులు తమ పరిజ్ఞానం, వ్యూహాలను మార్పిడి చేసుకోవడానికి సమావేశమయ్యారు. ఐఎంటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ శ్రీహర్ష రెడ్డి స్వాగతం పలికారు.

### ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఒప్పందాలు

నవతెలంగాణ- హైదరాబాద్

ఈ నేపథ్యంలో, భారతీయ వ్యాపారంలో 125 సంవత్సరాలకు పైగా గొప్ప చరిత్ర కలిగిన గోద్రెజ్ గ్రూప్ రుణ సమస్యలు, సవాళ్లను ఎదుర్కోవ దానికి సిద్ధంగా ఉంది. గోద్రెజ్ బ్రాండ్పై భారతీయ వినియోగదారుల విశ్వాసం తో 'నేషన్-బిల్డింగ్' అనే సిద్ధాంతంతో ముందుకు వెళ్తున్న గోద్రెజ్ క్యాపిటల్, దాని భాగస్వామ్య నెట్వర్కు గణనీయంగా విస్తరించడం ద్వారా తన నిర్మాణ్ ప్లాట్ఫారమ్పై పెద్ద ఎత్తున అంచనాలు పెట్టుకుంది. డీబీఎస్ బ్యాంక్ ఇండియా, వీసా, అమెజాన్, ఇతర పరిశ్రమల ప్రముఖులతో భాగస్వామ్యాలు ఎంఎస్ఎంఈ యజమానులకు వృద్ధి అవకాశాలను అందించడంలో గోద్రెజ్ క్యాపిటల్ నిబద్ధత ను నొక్కి చెబుతున్నాయి. ఈ భాగస్వామ్యాలు ఎంఎస్ఎంఈ లను బలోపేతం చేయడానికి రూపొందించబడ్డాయి, వారి వ్యాపార ప్రయాణంలో విభిన్నమైన విలువ ఆధారిత సేవలు, సమగ్ర మద్దతును అందిస్తాయి. దాని నిబద్ధతకు నిదర్శనంగా, భారతీయ ఆర్థిక సేవల రంగం డైనమిక్ ల్యాండ్ స్కేప్ ఎంఎస్ఎంఈ వృద్ధికి చురుగ్గా దోహదపడే దృష్టితో 130 భాగస్వాములను చేర్చడానికి నిర్మాణ్ తన సహకార నమూనాను విస్తరించింది.

### జనవరిలో ఫార్మా లైవ్ ఎక్స్‌పో

**ముంబయి:** ఇండియన్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐడిఎంఎ) వచ్చే నెలలో ముంబయిలో ఫార్మా లైవ్ ఎక్స్‌పో, సమ్మిట్‌ను నిర్వహించనున్నట్లు తెలిపింది. జనవరి 17-19 తేదిల్లో బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనున్న ఈ ప్రదర్శనకు 500 మంది ప్రదర్శకులు తమ 20,000 ఉత్పత్తులను ప్రదర్శించనున్నారని ఆ సంస్థ తెలిపింది. ఇందులో కేంద్ర ఔషధ శాఖ, ఫార్మాక్సిల్, ఎఫ్ఒపిఇ, ఎఫ్‌పిఎంఇ, బిడిఎంఎఐ తదితర సంస్థలు భాగస్వామ్యం కానున్నాయని ఆ వర్గాలు తెలిపాయి.

### మళ్లీ పుంజుకుంటున్న బిట్ కాయిన్

**వాషింగ్టన్** : క్రిప్టో కరెన్సీ బిట్ కాయిన్ మళ్లీ పుంజుకుంటుంది. తాజాగా 40వేల డాలర్లకు చేరింది. గతేడాది మే తర్వాత బిట్ కాయిన్ పెరగడం ఇదే తొలిసారి. వివిధ దేశాల కేంద్రీయ బ్యాంకుల ఆంక్షలు, ప్రభుత్వాల కఠిన నిర్ణయాలతో 2022లో బిట్ కాయిన్ భారీగా పతనాన్ని చవి చూసింది. ఇక ముందు కీలక వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉండకపోవచ్చునని యుఎస్ ఫెడ్ రిజర్వు ప్రకటనకు తోడు ద్రవ్యోల్బణం కూడా కాస్త దిగి రావడంతో వచ్చే ఏడాది వడ్డీరేట్లలో కోత విధిస్తామని పేర్కొనడం బిట్ కాయిన్ పుంజు కోవడానికి మద్దతునిచ్చిందని నిపుణులు భావిస్తున్నారు. ఇంతకుముందు 2021 నవంబర్‌లో బిట్ కాయిన్ దాదాపు 69 వేల డాలర్ల ఆల్ టైం గరిష్ట స్థాయికి చేరుకుంది.




### నగరంలో మహారాష్ట్ర టూరిజం రోడ్‌షో..

**హైదరాబాద్** : మహారాష్ట్ర టూరిజం అండ్ ట్రావెల్ సోమ వారం హైదరాబాద్‌లో రోడ్‌షో నిర్వహించింది. తమ ప్రదర్శనకు భారీ స్పందన లభించిందని ఆ రాష్ట్ర పర్యాటక విభాగం కార్యదర్శి జయశ్రీ భోజ్ తెలిపారు. ఈ షోకు నగరంలోని పర్యాటక రంగంలోని ప్రముఖులు హాజరయ్యారని పేర్కొన్నారు. తమ రాష్ట్రంలో అనేక ఆధ్యాత్మిక కేంద్రాలు సహా ప్రకృతి అందాలు నెలువై ఉన్నాయన్నారు. అంతరాష్ట్ర పర్యాటకాన్ని ప్రోత్సహించా లనేదే తమ లక్ష్యమన్నారు. తాము దేశంలో నిర్వహిస్తున్న రోడ్‌షోలకు గొప్ప స్పందన లభిస్తుందన్నారు.



## ఆప్ ఎంపీ రాఘవ్ చద్దాపై సస్పెన్షన్ ఎత్తివేత

నవతెలంగాణ- న్యూఢిల్లీ బ్యూరో



ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దాపై సస్పెన్షన్ వేటు ఎత్తి వేశారు. ఈ మేరకు సోమవారం రాజ్యసభ ఛైర్మెన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ సస్పెన్షన్ రద్దు చేశారు. ఆయనపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఒక తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు.

సభా కార్యక్రమాలకు హాజరు కాకుండా విధించిన సస్పెన్షన్ కారణంగా ఇంతవరకూ ఆయనకు పడిన శిక్ష సరిపోతుందని, సోమవారం నుంచి ఆయన సస్పెన్షన్ రద్దు చేసే విషయాన్ని సభ పరిశీలించాలని ఆ తీర్మానంలో ఆయన పేర్కొన్నారు. సస్పెన్షన్‌ను రద్దు చేయాలని రాజ్యసభ ఛైర్మెన్ తీసుకున్న నిర్ణయంపై రాఘవ్ చద్దా హర్షం వ్యక్తం చేశారు. 115 రోజుల సస్పెన్షన్ కాలంలో తనను ఆదరించి, ఆశీస్సులందించిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను సాగిస్తున్న పోరాటానికి అందరూ ధైర్యమిచ్చారని అన్నారు. గత ఆగస్టు 11న రాఘవ్ చద్దా రాజ్యసభ నుంచి సస్పెండయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ (సవరణ)-2023పై ప్రతిపాదిత సెలక్ట్ కమిటీకి అనుమతి తీసుకోకుండానే కొందరు సభ్యుల పేర్లను చేర్చినందుకు ఆయనపై సస్పెన్షన్ వేటు పడింది. రాజ్యసభ నేత పియూష్ గోయల్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. దీనిపై సభా హక్కుల కమిటీ విచారణ జరిపి, నివేదిక ఇచ్చేంత వరకూ సస్పెన్షన్ కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని రాఘవ్ చద్దా సుప్రీంకోర్టులో సవాలు చేశారు. బేషరతు క్షమాపణకు ఆయన అంగీకరించడంతో ఆయన క్షమాపణను సానుకూలంగా పరిశీలించాలని రాజ్యసభ ఛైర్మెన్‌కు అత్యున్నత న్యాయస్థానం సూచించింది.

## శివరాజ్ క్యాబినెట్‌లో 12 మంది మంత్రుల ఓటమి



**జైపూర్:** మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ గెలిచినా ..శివరాజ్ క్యాబినెట్‌లోని 12 మంది మంత్రులు ఓటమిపాల య్యారు. ఆ రాష్ట్ర హెూం మంత్రి నరోత్తమ్ మిశ్రా సహా క్యాబి నెట్‌లోని సీనియర్ మంత్రులు విజయాన్ని అందుకోలేక పోయారు. ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం రాష్ట్రంలో 230 అసెంబ్లీ స్థానాలుండగా... 163 చోట్ల బీజేపీ అభ్యర్థులు గెలిచారు. కాంగ్రెస్ 66 సీట్లు మాత్రమే గెలుచుకుంది. అదే సమయంలో భారత్ ఆదివాసీ పార్టీకి ఒక స్థానం లభించింది. మధ్యప్రదేశ్‌లో అధికారాన్ని నిలబెట్టుకోవడంతో పాటు ఎమ్మెల్యేల సంఖ్యను పెంచుకున్నామని బీజేపీ సంబురాలు చేసుకుంటున్నా.. ఆ 12 మంది మంత్రుల ఓటమిని దిగ మింగుకోలేకపోతోంది.రాష్ట్ర హెూం మంత్రి నరోత్తమ్ మిశ్రా కాంగ్రెస్ అభ్యర్థి రాజేంద్ర భారతిపై 7,742 ఓట్ల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది.

ఓటమిని ఎదుర్కొన్న ఇతర ప్రముఖ మంత్రుల్లో అటర్ నుంచి అరవింద్ భడోరియా, హర్దీ నుంచి కమల్ పటేల్ , బాలాఘాట్ నుంచి గౌరీశంకర్ బిసెన్ ఉన్నారు. వీరితో పాటు బద్వానీ నుంచి ప్రేమ్ సింగ్ పటేల్, బమోరీ నుంచి మహేంద్ర సింగ్ సిసోడియా, బద్నావర్ నుంచి రాజవర్ధన్ సింగ్ దత్తిగావ్, గ్వాలియర్ రూరల్ నుంచి భరత్ సింగ్ కుష్వాహా, అమర్పటన్ నుంచి రాంఖేలవన్ పటేల్, పోహ్రీ నుంచి సురేశ్ ధాకడ్, పార్సం నుంచి రాంకిషోర్ కవ్రే ఓడి పోయిన మంత్రుల్లో ఉన్నారు. మరో మంత్రి, మాజీ ముఖ్యమంత్రి ఉమాభారతి మేనల్లుడు రాహుల్ సింగ్ లోధి ఖర్గపూర్ నుంచి పరాజయం పాలయ్యారు. బీజేపీ అభ్యర్థి ఇమర్తి దేవి (సింధియా విధేయురాలు కూడా) దాబ్రా నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ రాజే చేతిలో 2,267 ఓట్ల తేడాతో ఓడిపోయారు. సాత్నా నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన గణేష్ సింగ్ 4,041 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి సిద్ధార్థ్ సుఖ్‌లాల్ కుష్వాహా చేతిలో ఓడిపోయారు.

**సీఎం రేసులో పలువురు...**

ముఖ్యమంత్రి పదవికి రేసు మొదలైంది. కేంద్ర వ్యవ సాయశాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, మోరెన్ జిల్లాలోని దిమాని అసెంబ్లీ స్థానం నుంచి బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ)కి చెందిన బల్వీర్ సింగ్ దండోటియాపై 24,461 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మరో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ పటేల్ కాంగ్రెస్‌కు చెందిన లఖన్ సింగ్ పటేల్‌ను 31,310 ఓట్ల తేడాతో ఓడించి నర్సింగ్‌పూర్ అసెంబ్లీ స్థానంలో గెలుపొందారు.ముఖ్యమంత్రి పదవికి మరో అభ్యర్థి, బీజేపీ జనరల్ సెక్రెటరీ కైలాశ్ విజయ వర్గియా కాంగ్రెస్ అభ్యర్థి , సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ శుక్లాను ఓడించారు.


## ఇండోనేషియాలో పేలిన అగ్నిపర్వతం.. 11 మంది హైకర్లు మృతి



**జకార్తా:** పశ్చిమ ఇండోనేషియాలోని అగ్ని పర్వత్వం పేలడంతో 11 మంది హైకర్లు మరణిం చారు. మరో ముగ్గురిని సహాయక బృందాలు రక్షిం చినట్లు అధికారులు సోమవారం తెలిపారు. గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. సుమత్రా ద్వీపంలో 2,891 మీటర్ల (9,484 అడుగుల) ఎత్తులో ఉన్న మౌంట్ మరాపీ ఆదివారం విస్ఫోటనం చెందింది. అగ్ని పర్వతం నుండి ఎత్తులో మూడు వేల మీటర్ల ఎత్తులో బూడిద చిమ్మిన దృశ్యాలు మీడియాలో వైరలయ్యాయి. సమీప గ్రామాలపై బురద ప్రవహించినట్లు అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం ఈ పర్వతంపై మొత్తం 75 మంది ట్రెక్కింగ్ వెళ్లినట్లు పదాంగ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ అధ్యక్షుడు అబ్దుల్ మాలిక్ వెల్లడించారు. వీరిలో 11 మంది పర్యాటకులు మరణించినట్లు నిర్ధారించారు. 12 మంది గల్లంతు కాగా, మరో 49 మంది పర్వతం నుండి కిందకి దిగారని, వారిని ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. అగ్నిపర్వతం వద్ద కాలిన గాయాలతో ముగ్గురు కనిపించారని, వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని మాలిక్ వివరించారు.

ఇప్పటికీ విస్ఫోటనం కొనసాగుతోందని, దీంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అన్నారు. అగ్నిపర్వతం నుండి పొగ, బూడిద సమీప ప్రాంతాలను కమ్మేశాయని చెప్పారు. విస్ఫోటనం తర్వాత బూడిద వర్షం కురిసిందని మౌంట్ మారాపి మానిటరింగ్ స్టేషన్‌లోని అధికారి అహ్మద్ రిఫాండి తెలిపారు. 10,000 కన్నా ఎక్కువ జనాభా ఉన్న పశ్చిమ సుమత్రాలోని మూడవ అతిపెద్ద నగరమైన బుకిట్టింగీని కూడా బూడిద కమ్మేసిందని అన్నారు. గ్రామస్తులకు మాస్కులు అందించామని, ఇళ్లలోనే ఉండాల్సిందిగా ఆదేశించినట్లు స్థానిక విపత్తు ఏజన్సీ అధికారి అడే సెటియావాన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇండోనేషియా ద్వీప సమూహం పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్‌లో ఉందని, ఖండాల ప్లేట్ల కదలిక కారణంగా ఈ ప్రాంతంలో తరుచూ అగ్నిపర్వతాల విస్ఫోటనం, భూకంపం సంభవిస్తుం టాయి. ఆగ్నేయాసియా దేశంలో సుమారు 130 క్రియాశీల అగ్నిపర్వతాలు ఉన్నాయి.






### యూనివర్శిటీ, కళాశాలల్లో మోడీ సెల్ఫీపాయింట్

## యూజీసీ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

- సీపీఐ(ఎం)ఎంపీ వి.శివదాసన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



దేశంలోని యూనివర్శిటీలు, కళాశాలల్లో ప్రధాని నరేంద్ర మోడీ ఫొటోతో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలన్న యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ప్రతిపాదన ఉపసం హరించుకోవాలని సీపీఐ(ఎం) ఎంపీ వి.శివదాసన్ డిమాండ్ చేశారు. ఈ ప్రతిపాదన దేశంలోని ఉన్నత విద్యా రంగాన్ని అవమానించడమేనని అన్నారు. సంకుచిత రాజకీయ ప్రచారానికి విద్యార్థులను సాధనాలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. యూజీసీ వంటి ముఖ్య సంస్థల సారథ్యంలో ఇలాంటి ఉత్తర్వులిచ్చే వ్యక్తులుండడం దేశ ప్రయోజనాలకు మేలు చేయదని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వును ఉప సంహరించుకునేలా జోక్యం చేసుకోవాలని ప్రధాని మోడీకి ఆయన లేఖ రాశారు.

### 'ఓటుకు నోటు'

## కేసు విచారణ జనవరికి వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసు విచారణను సుప్రీంకోర్టు జనవరి నెలకు వాయిదా వేసింది. 'ఓటుకు నోటు' కేసు నుంచి తనను తప్పించాలంటూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఇటీవల విచారణ సందర్భంగా రేవంత్ వేసిన రెండు పిటిషన్లను కొట్టేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం, వెంకట వీరయ్య పిటిషన్‌ను వాయిదా వేసింది. ఈ పిటిషన్ సోమవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్.వి.ఎన్. భట్టితో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది.

పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, తెలంగాణ ప్రభుత్వం తరపు స్టాండింగ్ కౌన్సిల్ శ్రీహర్ష పిచారాలు హాజరయ్యారు. ప్రస్తుతం తన ఆరోగ్యం బాగాలేనందున వాదనలు కొనసాగించలేనని సిద్ధార్థ లూథ్రా కోర్టుకు నివేదించారు. అందువల్ల ఈ పిటిషన్ తో పాటు దీనికి అనుబంధంగా మరో పిటిషన్ విచారణను వాయిదా వేయాలని అభ్యర్థించారు. అయితే జనవరిలో విచారణ చేపట్టేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా అంగీకారం తెలపగా.. జనవరి 6 కాకుండా మరే ఇతర రోజైన విచారణ చేపట్టాలని మరోసారి కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ధర్మాసనం కేసు విచారణను జనవరి నెలకు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది.

### ఉమ్మడి ఆస్తుల విభజన జాప్యంపై...

## దాఖలైన పిటిషన్‌పై విచారణ మార్చికి వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉమ్మడి ఆస్తుల విభజనలో జాప్యంపై దాఖలైన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వచ్చే ఏడాది మార్చికి వాయిదా వేసింది. ఆస్తుల విభజన వ్యవహారంలో జాప్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఇప్పటికే ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. కాగా మరోసారి ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్.వి.ఎన్.భట్టితో కూడిన ధర్మాసనం ముందుకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేంద్రం తరపు హాజరైన న్యాయవాదులు ఈ సందర్భంగా పలు అంశాలను ప్రస్తావించారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొన్న ధర్మాసనం... వివిధ అంశాల రీత్యా ఈ పిటిషన్ పై తదుపరి విచారణను మార్చికి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది.